# ప్రజాక్షేత్రం
PRAJA KSHETRAM
prajakshetram.in



అతి కొద్ది కాలంలోనే ఆదరణ పొందిన 'ప్రజాక్షేత్రం'
తెలుగు దినపత్రికలో పనిచేయుటకు
తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్టాలలోని మండలాల వారిగా
నియోజకవర్గాల వారిగా, జిల్లాల వారిగా
రిపోర్టర్లు కావలెను
అనుభవం గలవారికి ప్రాధాన్యం ఇవ్వబడును
ప్రజాక్షేత్రం
కాల్ : 9177920459



సంపుటి - 01 | సంచిక - 197 | హైదరాబాద్ | గురువారం | 31- 10 -2024 | పేజీలు - 6 | వెల.4/-


## తెలంగాణ సచివాలయం
# సెక్యూరిటీలో మార్పు

- ప్రభుత్వం ఉత్తర్వులు జారీ



**హైదరాబాద్,అక్టోబర్30ప్రజాక్షేత్రం:** సిఎం రేవంత్ భద్రత విషయంలో మార్పులు చేసిన పోలీస్ శాఖ సచివాలయం విషయంలోనూ మార్పులను చేపట్టింది. తెలంగాణ సచివాలయం వద్ద బందోబస్తు నిర్వహించే సెక్యూరిటీలో రాష్ట్ర ప్రభుత్వం కీలక మార్పులు చేసింది. ప్రత్యేక పోలీసు విభాగం నుంచి టీజీ ఎస్పీఎఫ్‌కు బాధ్యతలను అప్పగించింది. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం బుధవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఏక పోలీసు విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేస్తూ బెటాలియన్ కానిస్టేబుళ్లు, మిగతా 2లో..

## దేశానికి రోల్‌మోడల్‌గా
# బిసి కులగణన

- కులగణన హామీని నిలబెట్టుకుంటున్న కాంగ్రెస్
- సోనియాకు ఇచ్చిన హామీ అమలుచేసే యత్నం
- భవిష్యత్ జగనగణనకు ప్రామాణికంగా సర్వే
- గాంధీభవన్‌లో పార్టీ సమావేశంలో సిఎం రేవంత్



**హైదరాబాద్,అక్టోబర్30ప్రజాక్షేత్రం:** ప్రభుత్వం చేపట్టబోతున్న బిసి కులగణన దేశానికే రోల్ మోడల్‌గా మార్చాలని పార్టీ శ్రేణులకు సీఎం రేవంత్‌రెడ్డి పిలుపునిచ్చారు. బిసి కులగణన హామీని నిలబెట్టుకోవడం ద్వారా తెలంగాణను ఆదర్శంగా నిలుపుదామని అన్నారు. రాజకీయంగా ఎన్ని ఒడిదుడుకులు ఎదురైనా సోనియాగాంధీ ఇచ్చిన మాటను నిలబెట్టి తీరుతామని స్పష్టం చేశారు. కులగణనపై గాంధీభవన్‌లో జరిగిన ఉన్నతస్థాయి పార్టీ సమావేశంలో పాల్గొన్న సీఎం.. ప్రక్రియపై దిశానిర్దేశం చేశారు. భవిష్యత్తులో కేంద్ర ప్రభుత్వం చేపట్టే జనగణనలో మన తెలంగాణను మోడల్‌గా పరిగణనలోకి తీసుకునేలా డాక్యుమెంటును కేంద్రానికి పంపుతామని వివరించారు. కులగణనపై సమన్వయం చేసుకునేందుకు 33 జిల్లాలకు 33 మంది ప్రత్యేక అబ్జర్వర్లను నియమించాలని రేవంత్ రెడ్డి సూచించారు. బాధ్యతగా పనిచేయాలని కష్టానికి తగిన ఫలితం తప్పకుండా ఉంటుందని స్పష్టం చేశారు. రాహుల్ గాంధీ ఇచ్చిన మాట అమలు చేసే క్రమంలో ఎవరు అభ్యంతరకరంగా వ్యవహరించినా పార్టీ క్షమించదని హెచ్చరించారు. నవంబర్ 31లోగా ప్రక్రియ పూర్తి చేసి భవిష్యత్తు యుద్ధానికి సిద్ధం కావాలని పిలుపు నిచ్చారు. తెలంగాణ నుంచి నరేంద్ర మోదీపై యుద్ధం ప్రకటించాల్సి ఉందని స్పష్టం చేశారు. కులగణన ఎక్స్‌రే మాత్రమే కాదని అది మెగా హెల్త్ చెకప్ లాంటిదని ముఖ్యమంత్రి అభిప్రాయపడ్డారు. ప్రభుత్వ ఆదాయాన్ని సామాజిక న్యాయం ప్రకారం పంచడమే కాంగ్రెస్ విధానమని స్పష్టం చేశారు. నవంబర్ 6 నుంచి తెలంగాణలో కులగణన ప్రక్రియను ప్రారంభించ నున్నారు. దేశంలో తొలిసారిగా ఇక్కడ కులగణన చేపట్టనున్నారు. నవంబర్ 6న కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీని ఆహ్వానించాలని రాష్ట్ర నాయకత్వం యోచిస్తోంది. ఈమేరకు మిగతా 2లో..

## స్థానిక ఎన్నికల్లో బిసి రిజర్వేషన్లకు కమిషన్

- తెలంగాణ ప్రభుత్వానికి హైకోర్టు ఆదేశం




**హైదరాబాద్,అక్టోబర్30ప్రజాక్షేత్రం:** స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్ల అమలుకు ప్రత్యేక కమిషన్ ఏర్పాటు చేయాలని తెలంగాణ ప్రభుత్వాన్ని హైకోర్టు ఆదేశించింది. బిసి రిజర్వేషన్లను త్వరగా తేల్చితే స్థానిక ఎన్నికల్లో లబ్ది ఉంటుందని పిటిషనర్ వాదనతో ధర్మాసనం ఏకీభవించింది. ఈ క్రమంలో బీసీ రిజర్వేషన్ల అమలుకు ప్రత్యేక కమిషన్ ఏర్పాటు చేయాలని తెలంగాణ హైకోర్టు ఆదేశించింది. స్థానిక సంస్థల్లో మిగతా 2లో...


## పంచాయితీలను నిర్వీర్యం చేస్తున్న రాష్ట్రం

- కేంద్రం నిధులు ఇచ్చినా దారి మళ్లించిన రేవంత్
- రు.1200కోట్లు విడుదల చేస్తే.కేవలం 200 కోట్లు ఖర్చు
- సర్కార్ తీరుపై మండిపడ్డ బిజెపి ఎంపి రఘునందన్‌రావు



## మూసీ సుందరీకరణతో పేదల ఇళ్ల కూల్చివేత

- ఇళ్ల కూల్చివేతను తప్పకుండా వ్యతిరేకిస్తాం
- మల్లన్న సాగర్‌ను మించి మూసీకి పరిహారం ఇవ్వాలి
- రేవంత్ పాదయాత్ర చేస్తే మేమూ వస్తాం
- కుర్చీకాపాడుకునేందుకే రేవంత్ రెడ్డి తంటాలు
- ఇప్పటికిప్పుడు ఎన్నికలు జరిగితే వందసీట్లు ఖాయం
- కేసులతో బెదిరింపులకు దిగితే భయపడేది లేదు
- మాజీమంత్రి హరీష్‌రావు విమర్శలు




**హైదరాబాద్,అక్టోబర్30ప్రజాక్షేత్రం:** మూసీ సుందరీకరణకు తాము అనుకూలమేనని.. అయితే సుందరీకరణ పేరిట స్థిరాస్తి వ్యాపారానికి వ్యతిరేకమని బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు అన్నారు. మూసీ పేరిట కమిషన్లు, పేదల ఇళ్లను కూల్చడం వంటి వాటిని వ్యతిరేకిస్తున్నామన్నారు. మల్లన్న సాగర్ నిర్వాసిత కాలనీ రాజమౌళి సినిమాను తలపిస్తోందంటూ ఎద్దేవా చేశారు. మల్లన్నసాగర్ బాధితులకు ఒక్క ఇల్లూ కట్టలేదని తప్పుగా మాట్లాడారని.. మల్లన్నసాగర్‌కు 50వేల ఎకరాలు కాదు.. 17వేల మిగతా 2లో..

## బెయిల్ రద్దుపై కుట్ర శతాబ్దపు జోక్ : వైఎస్ షర్మిల




## జన్వాడ ఫామ్‌హౌజ్ కేసు

- పోలీసుల ఎదుట విచారణకు పాకాల హాజరు



## ధరలతో కళతప్పుతున్న
# పండగలు


- బాణా సంచా ధరల మోత



**హైదరాబాద్,అక్టోబర్30ప్రజాక్షేత్రం:** ధరల నేపథ్యంలో పండగలకు కళ తప్పింది. అన్ని పండగల్లాగే దీపావళి కూడా ఇంటికే పరిమితం కానుంది. బాణాసంచా కాల్చితేనే దీపావళి కాదు. అయితే దీపవాళి ప్రత్యేకతే వేరు. అయితే బాణాసంచా ధరలు కూడా విపరీతంగగా పెరిగాయి. దీపాలతో ఇల్లంతా వెలగించి కొత్త కాంతులను ఆహ్వానించడం ద్వారా పండగ జరుపు కోవాలి. అలాగే ధరలు దాడి చేస్తున్న వేళ కలసి పండగ జరుపుకోవాలని, బాణాసంచా కాల్చాలన్న మిగతా 2లో...

## ఆ ఏరివేతల వెనుక హోంశాఖ
# మంత్రి అమిత్ షా

- కెనడా ప్రభుత్వం ఆరోపణ



ప్రజాక్షేత్రం
PRAJA KSHETRAM

గురువారం 31 అక్టోబర్ 2024

# మూసీ సుందరీకరణతో పేదల ఇళ్ల కూల్చివేత

మెదటిపేజీ తరువాయి

ఎకరాలేనన్నారు. 14వేల ఎకరాలు ప్రభుత్వ పట్టా అసైన్డ్ భూమి.. 3వేల ఎకరాలు ఫారెస్ట్ భూమి అని చెప్పారు. ఏడు గ్రామాలు ముంపునకు గురైతే 14 గ్రామాలు అయ్యాయని తెలిపారు. సీఎం ఇలా మాట్లాడుతూపోతే ఇక ఆయన మాటలను ఎవరూ నమ్మరన్నారు. మూసీ బాధితులకు మల్లన్న సాగర్‌కు మించిన పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. మూసీ బాధితులకు గచ్చిబౌలి భూముల్లో ఇళ్లను నిర్మించి ఇవ్వాలి. హైదరాబాద్ నుంచి వాడపల్లి వరకు పాదయాత్ర చేద్దాం. సీఎం రేవంత్ రెడ్డి సెక్యూరిటీ లేకుండా పాదయాత్రకు రావాలని షరతు విధించారు. మమ్మల్ని డీల్ చేయడం కాదు.. రేవంత్ రెడ్డి తన కుర్చీని కాపాడుకోవాలి. పక్కనున్న వాళ్లే ఆయన్ను దించేయకుండా జాగ్రత్త పడాలి. ప్రభుత్వం వచ్చి ఏడాదైనా.. 6 మంత్రి పదవులు నింపుకోలేదు. ఇప్పుడు ఎన్నికలు జరిగితే భారాసకు 100 సీట్లు రావడం ఖాయమని హరీశ్‌రావు ధీమా వ్యక్తం చేశారు. ఇప్పటికిప్పుడు రాష్ట్రంలో ఎన్నికలు వచ్చినా బీఆర్ఎస్‌కు వంద సీట్లు వస్తాయని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు స్పష్టం చేశారు. తెలంగాణ భవన్‌లో ఆయన బుధవారం మీడియాతో మాట్లాడారు. రేవంత్‌రెడ్డికి సీఎం పదవి కేసీఆర్ పెట్టిన భిక్ష అని స్పష్టం చేశారు. కేసీఆర్ లేకుంటే తెలంగాణ వచ్చేది కాదని.. రేవంత్ సీఎం అయ్యేవాడు కాదన్నారు. కేసీఆర్‌కు, రేవంత్‌కు నక్కకు.. నాగలోకానికి ఉన్నంత తేడా ఉందన్నారు. సీనియర్లు తన కుర్చీని గుంజుకోకుండా రేవంత్ చేసుకోవాలని.. తన కుర్చీని ఎప్పుడు గుంజుకుపోతారోనన్న భయంలో రేవంత్ ఉన్నాడన్నారు. ఐదేళ్ల తర్వాత వచ్చేది బీఆర్ఎస్ మాత్రమేనని.. సీఎం అయ్యేది కేసీఆర్ అని స్పష్టం చేశారు. దేశంలో కాంగ్రెస్ మూడుసార్లు ఓడిందని.. మరి కాంగ్రెస్ ఖతం అయిపోయిందా? అంటూ ప్రశ్నించారు. 31 సాకులు చూపుతూ రుణమాఫీ చేయకుండా రేవంత్ రైతులను మోసం చేశారని విమర్శించారు. మంత్రి పదవులు నింపేందుకే రేవంత్‌కు హైకమాండ్ అనుమతి ఇవ్వట్లేదని.. విద్య, మైనారిటీ, పోలీసుశాఖలకు మంత్రులు, డిప్యూటీ స్పీకర్, చీఫ్‌విప్ లేరన్నారు. కేసీఆర్ పవర్‌ఫుల్ ఫైటర్, లీడర్ అని చెప్పారు. రేవంత్‌రెడ్డి చిల్లరమాటలు ఆపితే మించిదని సూచించారు. ఓ మంత్రి గవర్నర్‌ని కలిశారని.. ఇంకో మంత్రి కాబోయే సీఎంనని సోషల్ మీడియాలో పెట్టుకుంటున్నారని అన్నారు. సీఎం చిట్‌చాట్‌లో మాట్లాడి కుర్చీకి ఉన్న గౌరవం తగ్గించారని మండిపడ్డారు. రేవంత్‌రెడ్డి అబద్దాలు చూసి గోబెల్స్ కూడా సిగ్గుపడుతారన్నారు. రేవంత్ మాట్లాడితే ఎక్కడ ఆ దుర్భాష విని పిల్లలు చెడిపోతారోనని.. ఇండ్లల్లో తల్లిద్రండులు టీవీలను బంద్ చేస్తున్నారని పేర్కొన్నారు. హైదరాబాద్‌కు మూడువైపులా సముద్రం ఉందంటారని.. అలా అయితే గోవా వెళ్లడం ఎందుకని జోకులు వేస్తున్నారన్నారు. రాజీవ్ కంప్యూటర్ కనిపెట్టాడని అంటాడని.. దిల్‌సుఖ్‌నగర్‌లో విమానాలు అమ్ముతారని.. రాజ్యాంగబద్ధమైన పదవిలో ఉండీ ఇలా మాట్లాడుతూ పోతే.. గ్రూప్–1 పరీక్ష రాసేవాళ్లు ఏమైపోవాలని అన్నారు. తాను కొడంగల్‌లో ఓడితే రాజకీయ సన్యాసం తీసుకుంటానని.. సన్యాసం తీసుకోకుండా ఎంపీకి ఎందుకు పోటీశారని నిలదీశారు. శుద్ధమైన నదీ జలాలకు బీఆర్ఎస్ అనుకూలమని.. పేదల ఇండ్ల కూల్చివేతకు వ్యతిరేకమని క్లారిటీ ఇచ్చారు. కాళేశ్వరం మంచినీళ్లు మూసీకి తీసుకురావాలన్నది కేసీఆర్ విజన్ అని తెలిపారు. కొండపోచమ్మ సాగర్ నుంచి మూసీకి నీళ్లు తెచ్చేందుకు కేసీఆర్ డీపీఆర్ చేశారన్నారు. కొండపోచమ్మ సాగర్ కాకుండా మల్లన్నసాగర్ నుంచి ఎందుకు మారుస్తున్నారని ప్రశ్నించారు. రూ.1100కోట్లతో అయ్యే పనిని రూ.7వేలకోట్ల కమిషన్ కోసం పెంచారని మండిపడ్డారు. గచ్చిబౌలిలో 450 ఎకరాలు ప్రభుత్వ భూమి ఉందని.. మూసీ బాధితులకు ఆ స్థలం ఇవ్వాలని డిమాండ్ చేశారు. రూ.75కోట్లకు ఎకరా భూమి అమ్మింది రేవంత్ ప్రభుత్వమేనన్నారు. 2013 యాక్ట్ కంటే బాగా ఇవ్వమని తాము అడుగుతున్నామన్నారు. రేవంత్ పాలనలో ఇండ్లు కూల్చారు తప్పా.. ఒక్కటైనా కట్టారా? అని హరీశ్‌రావు నిలదీశారు. ఏక్ పోలీసింగ్ కోసం పోలీసుల పోరు జరుపుతున్నారని.. రేవంత్ చెప్పిందే వారు అడుగుతున్నారన్నారు. అంబేద్కర్ విగ్రహానికి సీఎం దండ వేయరని.. అక్కడికి ఎవరినీ వెళ్లనీయరంటూ హరీశ్‌రావు ధ్వజమెత్తారు.

సీఎం రేవంత్ వైఫల్యాలను ఎండగడుతున్నందుకే కేసులు పెడుతున్నారని ధ్వజమెత్తారు. రేవంత్ తప్పుడు విధానాలతో రియల్ ఎస్టేట్ పడిపోయిందని చెప్పారు. ఇతర రాష్ట్రాల్లో రియల్ ఎస్టేట్ పెరిగిపోతున్నా.. తెలంగాణలో మాత్రం ఎందుకు తగ్గుతోందని నిలదీశారు. హైడ్రా ఎఫెక్ట్‌తో రియల్ ఎస్టేట్ రంగం ధమాల్ ధమాల్ అయ్యిందన్నారు. రేవంత్ వైఫల్యాలను ఎండగడుతున్నందుకే తప్పుడు కేసులు పెట్టున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తప్పుడు కేసులతో తనను.. కేటీఆర్‌ను ఇరికించాలని చూస్తున్నారని ఆరోపించారు. తమపైనే కాకుండా ప్రశ్నించే గొంతులపైనా కేసులు పెడుతున్నారని మండిపడ్డారు. న్యాయస్థానాలపై తమకు నమ్మకం ఉందన్నారు. హైదరాబాద్‌లో 144 సెక్షన్ పెట్టడం తుగ్లక్ చర్య అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. అవినీతి, దురాలోచనతోనే ఆర్‌ఆర్‌ఆర్‌కు రూ.35వేలకోట్ల ఖర్చు అని అంటున్నారని.. కేంద్రం ఫ్రీగా చేస్తున్నప్పుడు తెలంగాణ ప్రభుత్వం ఖర్చు చేయడం ఎందుకని నిలదీశారు. అలైన్‌మెంట్ మార్చాల్సిన అవసరం ఏంటో చెప్పాలని డిమాండ్ చేశారు. రేవంత్ ప్రభుత్వం 11 నెలల్లోనే రూ.85వేలకోట్ల అప్పులు చేసిందన్నారు. తొమ్మిదిన్నరేళ్ల బీఆర్ఎస్ పాలనలో అభివృద్ధి, మూలధన పెట్టుబడి, సంక్షేమ పథకాల కోసం చేసిన అప్పు రూ.4,26,499కోట్లు మాత్రమేనన్నారు.

పదినెలల కాంగ్రెస్ పాలనలోనే రూ.85వేలకోట్ల అప్పులు తీసుకున్నట్లుగా క్లియర్‌గా ఉందని.. బడ్జెటేతర రుణాల వివరాలను తమకు చెప్పలేదని కాగ్ తన నివేదికలో చెప్పిందని గుర్తు చేశారు. అప్పుల వివరాలు ఎందుకు చెప్పడం లేదని.. ఎందుకు దాస్తున్నారని ప్రశ్నించారు. తీసుకున్న రుణాలను ఏం చేస్తున్నారని నిలదీశారు. రేవంత్‌కు ఫుట్‌బాల్ ఒక్కటే వచ్చని.. తనకు క్రికెట్ కూడా తెలుసునన్నారు. ఎన్నికలు ఎప్పుడు వచ్చినా గోల్ కొట్టేది.. వికెట్ తీసేది తామేనన్నారు. రేవంత్ బెదిరింపులకు ఇక్కడ ఎవరూ భయపడరని.. ప్రశ్నించే గొంతుక కేటీఆర్‌పై పగబడుతున్నారన్నారు. ఫార్ములా రేసింగ్‌పై ఏసీబీ విచారణ చేయనివ్వాలని.. ఇంకా ఏయే కేసులు పెడతారో చూస్తామన్నారు.

## తెలంగాణ సచివాలయం
# సెక్యూరిటీలో మార్పు

మెదటిపేజీ తరువాయి

వారి కుటుంబసభ్యులు ఆందోళన చేస్తున్న నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం అప్రమత్తమైంది. ఇంటెలిజెన్స్ హెచ్చరికల నేపథ్యంలో సీఎం రేవంత్ రెడ్డి సెక్యూరిటీని ఇప్పటికే మార్చేసింది. ఆర్మ్‌డ్ రిజర్వ్ పోలీసులతో ముఖ్యమంత్రి నివాసం వద్ద భద్రత కల్పిస్తున్నది. ఇప్పుడు సచివాలయం బందోబస్తు విషయంలోనూ ప్రత్యేక పోలీసు విభాగం నుంచి టీజీఎస్పీఎఫ్‌కు బాధ్యతలను బదిలీ చేసింది. కాగా, గతంలో ఎస్‌పీఎఫ్ పర్యవేక్షణలోనే సచివాలయ బందోబస్తు కొనసాగింది. కానీ కొత్త సచివాలయం నిర్మాణం తర్వాత స్పెషల్ పోలీసులకు బాధ్యత అప్పగించారు. ఇప్పుడు బెటాలియన్ కానిస్టేబుళ్ల ఆందోళన నేపథ్యంలో తిరిగి ఎస్‌పీఎఫ్‌కు సెక్యూరిటీ బందోబస్తు బాధ్యతను అప్పగించారు.

# స్థానిక ఎన్నికల్లో బిసి రిజర్వేషన్లకు కమిషన్

మెదటిపేజీ తరువాయి

బీసీ రిజర్వేషన్లకు సంబంధించి ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ఒక జీవో విడుదల చేసింది. బీసీ రిజర్వేషన్లపై అధ్యయనం చేసే బాధ్యతను రాష్ట్ర ప్రభుత్వం బీసీ కమిషన్‌కు అప్పగించింది. దీనిని సవాల్ చేస్తూ బీసీ సంక్షేమ సంఘం నేత ఆర్. కృష్ణ య్య హైకోర్టును ఆశ్రయించారు. రిజర్వేషన్ల అమలుపై అధ్యయనం చేసే బాధ్యతను బీసీ కమిషన్‌కు అప్పగించడం సుప్రీంకోర్టు తీర్పులకు విరుద్ధమని పిటిషనర్ తరఫు న్యాయవాది వాదించారు. ప్రభుత్వ జీవో ప్రకారం ఒకటి రెండు నెలల పాటు రాష్ట్రంలో బీసీ కమిషన్ అధ్యయనం చేసి నివేదిక అందిస్తుంది. గతంలో మహారాష్ట్రలో ఇలాగే బీసీ కమిషన్ చేసిన అధ్యయనాన్ని అక్కడి హైకోర్టు కొట్టివేసింది. ఇక్కడ నివేదిక సమర్పించిన తర్వాత అదేవిధంగా జరిగితే సమయం వృథా అవుతుంది. అందువల్ల ఇప్పడే ప్రత్యేక కమిషన్ ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని ఆదేశించాలని పిటిషనర్ తరఫున మాజీ అడ్వొకేట్ జనరల్ ప్రసాద్ కోర్టును కోరారు.

## ధరలతో కళతప్పుతున
# పండగలు

మెదటిపేజీ తరువాయి

ఆలోచన నుంచి బయటకు రావాలి. దీపావళి రోజు దీపాలు వెలిగించి, లక్ష్మీపూజలతో, ఇంటి పిండి వంటలకే ప్రాధాన్యం ఇస్తూ పండగ జరుపుకోవడం ఉత్తమం. ఏటా దీపావళి పర్వది నాన్ని పిల్లాపెద్దలు కసలి ప్రజలు ఉత్సాహంగా జరుపు కోవడం ఆనవాయితీగా వస్తోంది. చెడుపై మంచి గెలుపు నకు చిహ్నంగా దీపాల పండుగను జరుపుకొంటారు. దీపాల పండుగ వేడుకలకు ప్రజలు ముందుగానే దీపాలు వెలిగించేందుకు సిద్ధం కావడం ఈ యేడాది విశేషంగా చెప్పుకోవాలి. తగంలో ఎప్పుడూ లేనంతగా ఇప్పుడు ప్రజలు దీపాలను వెలిగించేందుకు సిద్ధం అవుతున్నారు. ఈ మేరకు మహిళలు ప్రమిదలను కొనుగోలు చేస్తున్నారు. ధరలు పెరిగిన నేపథ్యంలో పరిమిత ఖర్చుతోనే ప్రజలు గ్రీన్ దీపావళి జరుపుకోవడానికి ఆసక్తి చూపు తున్నారు. పటాసులు కొనుగోలు చేయకుండా మట్టి ప్రమిదలలో దీపాలు వెలిగించి ఆనందాన్ని అందరితో పంచుకోవడానికి ఆసక్తి చూపుతున్నారు. ధరల దెబ్బంతో వెలుగుల పండుగ దీపావళి కళతప్పుతోందన్న భావన రాకుండా దీపాలను వెలిగించి పూజలలో భక్తిప్రపత్తులు చాటడం ముఖ్యం. అయితే తారాజువ్వల వెలుగులు, టపాసుల మోతలతో సందడిగా సాగాల్సిన పండుగ రోజు ఈసారి నిశబ్దంగా గడిచిపోనుందన్న భావన పిల్లల్లో ఉండడం సహజం. పర్యావరణహితం కూడా దృష్టిలో పెట్టుకోవాలి. ఏటా పండుగకు వారం ముందునుంచే బాణాసంచా విక్రయాలతో సందడి ప్రారంభమవుతుంది. బాణాసంచా దుకాణాలకు అనుమతి పక్రియలో భాగంగా ఒక్కో దుకాణదారుడు రూ.30వేల వరకు ఖర్చు చేసినట్లు సమాచారం. ఇక ఒక్కో దుకారణదారుడు సుమారు లక్ష నుంచి రూ.5లక్షల వరకు బాణసంచా కొను గోలు చేసినట్లు సమాచారం. ప్రస్తుతం అమ్మకాలు సాగుతాయా లేవా అన్న భయం ఉంది.

# దేశానికి రోల్‌మోడల్‌గా బిసి కులగణన

మెదటిపేజీ తరువాయి

గాంధీ భవన్‌లో పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో నిర్ణయం తీసుకున్నారు. కార్యక్రమంలో సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పాల్గొన్నారు. కులగణన తర్వాత ఏయే సంక్షేమ కార్యక్రమాలకు ఎంత నిధులు కేటాయించాలో తెలిసే అవకాశం ఉంది. త్వరలో దీనిపై అఖిలపక్ష సమావేశం నిర్వహిస్తామని మంత్రులు తెలిపారు. త్వరలో అన్ని జిల్లాల్లో కులగణనపై సమావేశాలు ఏర్పాటు చేస్తామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. సామాజికంగా, ఆర్థికంగా వెనకబడిన వారిని ఆదుకోవడానికి ఈ సర్వే ఉపయోగపడుతుందని చెప్పారు. రాహుల్ గాంధీ హామీ మేరకు కులగణన చేస్తున్నామన్నారు. సర్వేతో అందరి సామాజిక, ఆర్థిక పరిస్థితులు తెలుస్తాయని పేర్కొన్నారు. భవిష్యత్‌లో దేశమంతా తెలంగాణను అనుసరిస్తుందని భట్టి విక్రమార్క తెలిపారు. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు, ఎమ్మెల్యేలు, పార్టీ సీనియర్ నేతలు సమావేశంలో పాల్గొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్నది బీసీ కులగణన కాదు.. సమగ్ర కులగణన అని పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్‌గౌడ్ స్పష్టం చేశారు. కులగణన సర్వేను కాంగ్రెస్ అత్యంత ప్రాధాన్యం ఉన్న విషయంగా తీసు కుందన్నారు. కులగణన ఎక్స్ రే మాత్రమే కాదు మెగా హెల్త్ చెకప్ లాంటిదన్నారు. భారత్ జోడో యాత్రలో రాహుల్ అన్ని పరిస్థితులు చూశారు... కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో కులగణన చేయాలని నిర్ణయించారు. కులగణన నిష్పక్షపాతంగా నిర్వహిస్తామని అన్నారు. నవంబర్ 2న జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుల ఆధ్వర్యంలో సమావేశం నిర్వహిస్తామన్నారు. ఈ సమావేశాలకు అన్ని వర్గాల ప్రజలను ఆహ్వానిస్తామని తెలిపారు. డిసెంబర్ 7 నాటికి కాంగ్రెస్ ఏడాది పాలన పూర్తవుతుందని మహేశ్ కుమార్ గౌడ్ అన్నారు. ఆలోపు సమగ్ర కులగణన సర్వేను హైకోర్టుకు అందిస్తామన్నారు. రాహుల్ ఇచ్చిన మాట ను నెరవేర్చబోతున్నామన్నారు. రాహుల్ ప్రధాని కావడానికి తెలంగాణ మోడల్ ఉపయోగపడుతుందన్నారు. నవంబర్ 31 లోగా కులగణన పూర్తి చేస్తామన్నారు. కులగణనపై నవంబర్ 5 లేదా 6 న రాష్ట్రస్థాయి సమావేశం ఉంటుందన్నారు. ఈ సమావేశానికి అన్ని వర్గాల ప్రజలను భాగస్వామ్యులను చేస్తామని చెప్పారు. కేంద్రం చేపట్టబోయే జనగణనలో ఓబీసీ కులగణను చేర్చాలని కోరుతామన్నారు. ప్రభుత్వ ఆదాయన్ని సామాజిక న్యాయం ప్రకారం పంచుతామని మహేశ్ కుమార్ గౌడ్ చెప్పారు. కామారెడ్డి బీసీ డిక్లరేషన్‌లో భాగంగా రాహుల్ గాంధీ ఆదేశాల మేరకు.. దేశంలో మొదటిసారి సమగ్ర కుల గణన పక్రియ ఈనెల 6 వ తేదిన ప్రారంభమవుతుందని బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. బుధవారం ఆయన గాంధీభవన్‌లో మీడియా సమావేశంలో మాట్లాడారు. సమగ్ర సర్వే సక్రమంగా జరిగి భవిష్యత్‌లో అందరికి సమ న్యాయం జరిగేలా అందరు సహకరించాలన్నారు. దీనికి సంబంధించి త్వరలో అఖిలపక్ష సమావేశాన్ని ఏర్పాటు చేస్తామని స్పష్టం చేశారు. క్షేత్ర స్థాయిలో ఉన్న కాంగ్రెస్ నాయకులు కూడా గ్రామీణ ప్రాంతాలలో అధికారులకు సహకరించాలని సూచించారు. 50 ఇళ్లకు అధికారుల బృందం సమగ్ర సమాచార సేకరణ చేపడుతుందని పేర్కొన్నారు. కాంగ్రెస్ కార్యకర్తలు అన్ని రకాలుగా అందుబాటులో ఉండాలన్నారు. తెలంగాణలో కులగణన పక్రియను చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వం చారిత్రక నిర్ణయం తీసుకుందని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు. భారాస నేతలు ప్రభుత్వాన్ని విమర్శించ డమే పనిగా పెట్టుకున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వెనుకబడిన కులాలకు చెందిన వారిపై భారాసకు ప్రేమలేదన్నారు. తెలంగాణ పీసీసీ చీఫ్‌గా బలహీన వర్గాలకు చెందిన వ్యక్తినే కాంగ్రెస్ పార్టీ నియమిం చిందని ఈ సందర్భంగా మంత్రి గుర్తు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఏ కార్యక్రమం చేపట్టినా ప్రతిపక్ష నేతలు విమర్శలు చేస్తూ.. అనవసర రాద్ధాంతం చేస్తున్నారని మండిపడ్డారు. గత ప్రభుత్వం చేసిన అప్పులకు ఈ ప్రభుత్వం వడ్డీలు కడుతోందన్నారు. మేనిఫెస్టోలో ప్రకటించని కార్యక్రమాలనూ చేపడుతున్నామన్న విషయాన్ని ప్రతిపక్ష నేతలు గుర్తించాలని హితవు పలికారు.

# పంచాయితీలను నిర్వీర్యం చేస్తున్న రాష్ట్రం

హైదరాబాద్,అక్టోబర్30ప్రజాక్షేత్రం:

గ్రామాల అభివృద్దిని కాంక్షించి కేంద్రం నిధులు విడుదల చేస్తున్నా ప్రభుత్వాలు నిర్లక్ష్యంగా వ్యవహరించడం వల్ల అభివృద్ధి కుంటుపడుతోందని బిజెపి మెదక్ ఎంపీ రఘునందన్ రావు అన్నారు. గ్రామాలకు కేటాయించిన నిధులను పక్కదారి పట్టించడం సరికాదన్నారు. పల్లె ప్రగతి నిధులు విడుదల చేయ కుండా గ్రామీణ ప్రాంతాల్లో అభివృద్ధి కుంటుపడిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్వాకంతో పంచాయతీ సెక్రటరీలు కూడా సొంత డబ్బుతో పనులు చేయించారన్నారు. రాష్ట్రంలో ఎవరు అధికారంలో ఉన్నా గ్రామాలు బాగుండాలని కేంద్ర ప్రభుత్వం నిధులు విడుదల చేస్తుందని రఘునందన్ రావు అన్నారు. ఆరునెలల క్రితం కేంద్రం 1200 కోట్ల రూపాయలు విడుదల చేసిందని తెలిపారు. బుధవారం ఆయన హైదరాబాద్‌లోని భాజపా కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ.. గ్రామ పంచాయతీలను రాష్ట్ర ప్రభుత్వం నిర్వీర్యం చేస్తున్నదని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం మహాత్మాగాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద రూ.1200 కోట్ల నిధులు విడుదల చేస్తే.. రాష్ట్ర ప్రభుత్వం కేవలం రూ.200 కోట్లు మాత్రమే ఖర్చు చేసిందన్నారు. మిగిలిన రూ.1000 కోట్ల నిధులను రేవంత్‌రెడ్డి సర్కారు ఇతర కార్యకలాపాలకు దారి మళ్లించిందని ఆరోపించారు. గ్రామ పంచాయతీల్లో విద్యుత్ బిల్లులు చెల్లించలేని పరిస్థితి ఉందన్న రఘునందన్.. పల్లె ప్రగతికి నిధులు వెచ్చించడం లేదని దుయ్యబట్టారు. పంచాయతీ కార్యదర్శులు సొంతంగా శానిటైజేషన్ కోసం రూ.3 లక్షల నుంచి రూ.5 లక్షల వరకు ఖర్చు చేస్తున్నారని తెలిపారు. గ్రామాల్లో పనులు పూర్తి చేసి బిల్లుల కోసం ఎదురు చూస్తున్నారని.. కేవలం 200 కోట్ల రూపాయలు మాత్రమే ఖర్చు చేసి మిగిలిన నిధులు దారి మళ్లించారని మండిపడ్డారు. ఆ బిల్లులు ఇవ్వకపోవడంతో కేంద్ర ప్రభుత్వం నుంచి రావాల్సిన రూ.600 కోట్లు పెండింగ్‌లో పడ్డాయన్నారు. కేంద్ర ప్రభుత్వం 15వ ఆర్థిక సంఘం రెకమండేషన్ మేరకు రూ.500 కోట్లు విడుదల చేసిందని.. నేషనల్ హెల్త్ మిషన్ కోసం 300 కోట్ల రూపాయలు విడుదల చేసిందని చెప్పారు. హెల్త్ సెంటర్ నిర్మాణం చేయాలని చెప్పిందన్నారు. కానీ రాష్ట్ర ప్రభుత్వం నిర్వాకంతో గ్రామాలలో జ్వరాలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. కేంద్ర ప్రభుత్వం రెండు వేల కోట్ల రూపాయలు విడుదల చేసినా తెలంగాణ సర్కార్ వాటిని దారి మళ్లించిందని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం నిధులు కావాలి కానీ కేంద్రం పేరు చెప్పేందుకు మనసు రాదంటూ మండిపడ్డారు. నియోజకవర్గానికి 3,500 ఇల్లు కట్టిస్తామని చెప్పిందని.. వాటిని కట్టేందుకు కూడా రాష్ట్ర ప్రభుత్వం వద్ద నిధులు లేవని.. ఆ నిధులను కూడా అర్బన్ మిషన్ కింద సేకరిస్తోందన్నారు. వాటిని ఎవరు పంచాలనేది దానిపై కొట్లాట మొదలైందన్నారు. కలెక్టర్‌లతో కాకుండా గ్రామాల్లో కాంగ్రెస్ కార్యకర్తల చేతుల మీదుగా ఆ నిధులు అందజేస్తామని చెబుతున్నారన్నారు. మునిసిపాలిటీలలో 250 కోట్ల రూపాయలు కేంద్ర ప్రభుత్వం తాగునీటి కోసం విడుదల చేసిందన్నారు. మా పైసలు తీసుకుని మా భాగస్వామ్యం లేకుండా ఇళ్లను పంచి పెడితే కచ్చితంగా అడ్డుకుంటాం. ఇందిరమ్మ కమిటీలు చెల్లుబా టు కావు. ప్రతి స్కీంకు ఇందిరా గాంధీ, రాజీవ్ గాంధీ పేర్లు పెట్టే భావదారిద్య్రం ఉంది. మూసీ శుద్ధి, సుందరీకరణకు మేం వ్యతిరేకం కాదు . అభివృద్ధి పేరుతో కార్పొరేట్ కంపెనీలకు పనులు అప్పజెబితే మాత్రం వ్యతిరేకిస్తాం. మూసీకి కొండ పోచమ్మ సాగర్ నుంచి నీరు తెస్తే 1500 కోట్ల రూపాయలు ఖర్చవుతాయి. మల్లన్న సాగర్ నుంచి నీరు తెస్తే 7వేల కోట్ల రూపాయలు ఖర్చు అవుతుంది. పేదోళ్లు కట్టిన ఇంటి వద్ద 50 మీటర్ల దూరం అభివృద్ధి చేస్తాం అంటున్నారు. మూసీ అభివృద్ధిలో క్విడ్ ప్రోక్రో ఉన్నట్లు అనుమానం ఉంది. ప్రజలు బీఆర్ఎస్‌కు సీఆర్ఎస్ ఇచ్చారు.. వారిని ఫాం హౌస్‌లకు పరిమితం చేశారు. పేదోళ్లకు కట్టించేందుకు కేంద్ర ప్రభుత్వం ఎన్ని నిధులైనా ఇస్తుంది. కుక్కతోక పటాకులు పేలుస్తారా .. సుతీల్ బాంబు పేలుస్తారా చూడాలి. అదిపేలుస్తాం ఇది పేలుస్తాం అని బ్రేకింగ్ ప్లేట్ల కోసం మాట్లాడకుండా అవినీతిపరులను అరెస్టు చేస్తే మేం స్వాగతిస్తాం అని ఎంపీ రఘునందర్ రావు వెల్లడించారు.

# బెయిల్ రద్దుపై కుట్ర శతాబ్దపు జోక్ : వైఎస్ షర్మిల

అమరావతి, అక్టోబర్ 30 ప్రజాక్షేత్రం:

ఏపీ మాజీ సీఎం జగన్ బెయిల్ రద్దుకు కుట్ర జరుగుతుందని పేర్కొనడం ఈ శతాబ్దపు పెద్ద జోక్ అని వైఎస్ షర్మిల అన్నారు. కుటుంబంలో ఆస్తుల పంపకంలో జరుగుతున్న వివాదంపై మరోసారి ఆమె స్పందించారు. వందశాతం వాటాలు బదలాయిస్తామని ఎంవోయూ పై వైఎస్ జగన్ సంతకం చేశారు. బెయిల్ రద్దవుతుందని సంతకం చేసినప్పుడు తెలియదా? అంటూ ఎద్దేవా చేశారు. 2021లో క్లాసిక్ రియాలిటీ, సండూర్, సరస్వతి షేర్లను ఎలా అమ్మారు? విజయమ్మకు రూ. 42 కోట్లకు షేర్లు ఎలా అమ్మారు? షేర్లు అమ్మడం స్టేటస్ కోను ఉల్లంఘించినట్లు కాదా? అంటూ ప్రశ్నల వర్షం కురిపించారు. షేర్ల బదిలీకి, బెయిల్ రద్దుకు సంబంధం లేదని మీకు తెలుసు కాబట్టే షేర్లను విక్రయించి, సంతకాలు చేశారని ఆరోపించారు. షేర్లు విక్రయించి ఇప్పుడేమో రాజకీయాలు చేస్తున్నారని మండిపడ్డారు. జగన్ బెయిల్‌కు వచ్చిన ఇబ్బందేమీ లేదని విజయమ్మకు తెలుసని అన్నారు. ఈడీ అటాచ్ చేసింది షేర్లు కాదని, రూ. 32 కోట్లు విలువైన కంపెనీ స్థిరాస్తి అని పేర్కొన్నారు. షేర్ల బదలాంపుపై ఎలాంటి ఆంక్షలు, అభ్యంతరాలు తనకు లేవని వెల్లడించారు. స్టేటస్‌కో ఉన్నది షేర్లపై కాదని తెలిపారు. గతంలోనూ ఎన్నో కంపెనీల ఆస్తులను ఈడీ అటాచ్ చేసింది. అటాచ్ చేసిన వాటి షేర్లు, స్టాక్‌మార్కెట్‌లో ట్రేడింగ్, బదిలీలు మాత్రం ఆపలేదని అన్నారు. ఈడీ అటాచ్ చేసినందువల్ల షేర్ల బదిలీ చేయకూడదనడం హాస్యాస్పదమని షర్మిల తెలిపారు.

# జన్వాడ ఫామ్‌హౌజ్ కేసు

హైదరాబాద్,అక్టోబర్30ప్రజాక్షేత్రం:

జన్వాడ ఫామ్‌హౌస్ కేసుకు సంబంధించి మాజీ మంత్రి కేటీఆర్ బావమరిది రాజ్ పాకాల మోకిల పోలీసుల ఎదుట విచారణకు హాజరయ్యారు. దాడి జరిగిన సమయంలో అదృశ్యమైన పాకాల బుధవారం పోలీసుల ఎదుట ప్రత్యక్షం అయ్యారు. అలాగే హైకోర్టులో ముందస్తు బెయిల్ కూడా దాఖలు చేశారు. ఈ క్రమంలో న్యాయవాదితో పాటు ఆయన విచారణకు వచ్చారు. నార్సింగి ఏసీపీ రమణ గౌడ్ ఆధ్వర్యంలో విచారణ సాగుతోంది. ఇటీవల రాజ్ పాకాలకు పోలీసులు నోటీసులు జారీ చేశారు. పార్టీ కేసుకు సంబంధించి విచారించాల్సి ఉందని అందులో పేర్కొన్నారు. జన్వాడలో ఫామ్‌హౌస్‌పై ఇటీవల సైబరాబాద్ ఎస్‌వోటీ పోలీసులు దాడులు చేశారు. ఇక్కడి రిజర్వ్ కాలనీలో ఉన్న రాజ్ పాకాల ఫామ్‌హౌస్‌లో శనివారం రాత్రి పార్టీ నిర్వహించారు. భారీ శబ్దాలతో ఈవెంట్ నిర్వహిస్తున్నట్లు సమాచారం అందడంతో పోలీసులు తనిఖీలు చేపట్టారు. 21 మంది పురుషులు, 14 మంది మహిళలను అదుపులోకి తీసుకున్నారు. 35 మందితో నిర్వాహకులు మద్యం పార్టీ నిర్వహిం చారు. డ్రగ్స్ పరీక్షలు నిర్వహించిన పోలీసులు.. రాజ్ పాకాల స్నేహితుడు విజయ్ మద్దూరి కొకైన్ తీసుకున్నట్లు నిర్ధరించారు. ఎన్‌డీపీఎస్ యాక్ట్ కింద కేసు నమోదు చేశారు. ఈ కేసు విచారణలో భాగంగానే రాజ్ పాకాలకు నోటీసులు ఇచ్చారు.

# ఆ ఏరివేతల వెనుక హెూంశాఖ మంత్రి అమిత్ షా

న్యూఢిల్లీ, అక్టోబర్ 30ప్రజాక్షేత్రం:

కెనడాలో ఉన్న సిక్కు వేర్పాటువాదల ఏరివేతకు ప్లాన్ వేసింది భారత హెూంశాఖ మంత్రి అమిత్ షా అని కెనడా ప్రభుత్వం ఆరోపించింది. ప్రధాని మోదీకి సన్నిహితుడైన అమిత్ షా సిక్కు వేర్పాటువాదులను టార్గెట్ చేసినట్లు ఆ దేశం పేర్కొన్నది. కెనడా చేసిన ఆరోపణలను భారత ప్రభుత్వం కొట్టిపారేసింది. ఖలిస్తానీల ఏరివేత వెనుక అమిత్ షా పాత్ర లేదని భారత ప్రభుత్వం స్పష్టం చేసింది. సిక్కు వేర్పాటువాదులను షా టార్గెట్ చేసిన విషయాన్ని కెనడా విదేశాంగ శాఖ మంత్రి డేవిడ్ మారిసన్ తొలుత అమెరికాకు చేరవేశారు. అమెరికాకు చెందిన వాషింగ్టన్ పోస్టు పత్రికకు ఆ సమాచారం ఇచ్చింది తానే అని డేవిడ్ పార్లమెంటరీ ప్యానెల్ భేటీలో తెలిపారు. సిక్కు వేర్పాటువాదుల హత్యకు ప్లాన్ వేసిన వ్యక్తి షానేనా అని ఓ జర్నలిస్టు అడిగారని, అయితే ఆ వ్యక్తికి అవునని తాను సమాధానం ఇచ్చినట్లు మారిసన్ తెలిపారు.

# ముగ్గురు కేజీబీవీ విద్యార్థునిల పరిస్థితి విషమం?..

## - హైదరాబాద్‌కు తరలింపు



పెద్దపల్లి అక్టోబర్ 30 (ప్రజాక్షేత్రం):

ముత్తారం కేజీబీవీలో అస్వస్థతకు గురైన విద్యార్థుల్లో ముగ్గురి పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలిసింది. 53 మంది విద్యార్థినిలు ఆదివారం రాత్రి పెద్దపల్లి ప్రభుత్వ దవాఖానలో చేరగా.. ఆరోగ్యం కుదుట పడటంతో సోమవారం 39 మందిని, మంగళవారం 6 గురిని డిశ్చార్జి చేశారు. అయితే 8 మందిలో నలుగురికి దగ్గు తీవ్రత తగ్గకపోవడంతో సోమవారం రాత్రి కరీంనగర్‌కు తరలించారు. అక్కడ కూడా ఆరోగ్య పరిస్థితి మెరుగు పడకపోవడంతో రేవతి, సునీత, రక్షితలను హైదరాబాద్‌లోని అపోలో హాస్పిటల్‌కు తరలించినట్లు అధికారులు తెలిపారు. కాగా, పెద్దపల్లి జిల్లాలోని ముత్తారం కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో దాదాపు 60 మంది విద్యార్థినులు అస్వస్థతకు గురైన విషయం తెలుసుకున్న అధికారులు వెంటనే వారిని పెద్దపల్లి దవాఖానకు తరలించి చికిత్స అందించారు. తల్లిదండ్రులు పాఠశాల వద్దకు చేరుకొని ఆందోళన చెందుతున్నారు. ఇటీవల పాఠశాల పరిధిలో గడ్డి మందు కొట్టించగా.. అదే గడ్డిని ఆదివారం విద్యార్థినులతో తొలగించారు. ఆ ప్రభావం వల్ల జరిగిందా లేక ఫుడ్ పాయిజన్ జరిగిందా అనే కోణంలో అధికారులు ఆరా తీస్తున్నారు.

# పత్తి పంటకు మద్దతు ధర కల్పించాలి

- సిసిఐ కొనుగోలు కేంద్రాలు వెంటనే ఏర్పాటు చేయాలి
- కౌలు రైతులను దుకోవాలి
- సీపీఐ (ఎం) జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు



సంగారెడ్డి జిల్లా అక్టోబర్ 30 (ప్రజాక్షేత్రం)

సీసీఐ పత్తి కొనుగోలు కేంద్రాలు వెంటనే ఏర్పాటు చేసి, పంటకు మద్దతు ధర కల్పించాలని సీపీఐ(ఎం) కార్యదర్శి గొల్లపల్లి జయరాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సంగారెడ్డి జిల్లా సదాశివపేట మండలంలోని మెలిగిరిపేట గ్రామంలో పత్తి పంటను సిపిఎం నాయకులతో కలిసి పరిశీలించారు. రైతులతో మాట్లాడారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు మాట్లాడుతూ పత్తి పంటకు గిట్టుబాటు ధర లేక దళారులు, వ్యాపారులు కుమ్మక్కై రైతులను అనేక ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లాలో 3.70 లక్షల ఎకరాల్లో ప్రదాన పంటగా పత్తి ఉన్నదని అన్నారు. జిల్లా వ్యాప్తంగా వెంటనే సిసిఐ కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. పత్తికి క్వింటాళ్ల కు 10 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ సంవత్సరం వర్షాల వల్ల పత్తి రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. పెట్టిన పెట్టుబడులు వస్తాయ రావా అనే ఆందోళనలో ఉన్నారని అన్నారు. సీసీఐ కొనుగోలు కేంద్రాల్లో ప్రారంభం చేయక పోవడం వల్ల ప్రభుత్వం దళారీలను ప్రోత్సహించినట్టుగా ఉందన్నారు. సీసీఐ కొనుగోలు కేంద్రాల్లో కూడా ప్రభుత్వం క్వింటాకు రూ.7521 ధర కల్పిస్తున్నారని, అలా కాకుండా కనీసం క్వింటాకు రూ.10వేలు ఇచ్చి రైతాంగాన్ని ఆదుకోవాలని కోరారు. జిల్లా వ్యాప్తంగా కాటన్ కంపెనీల యాజమాన్యం, అధికారులు, ప్రజా ప్రతినిధులు నిర్లక్ష్యంగా వ్యవహరించి, సకాలంలో సీసీఐ కేంద్రాలను ఏర్పాటు చేస్తలేదని రైతులు వాపోతున్నారని, కలెక్టర్ స్పందించి రైతులకు సహకరించాలని కోరారు. సీపీఐ(ఎం) ఏరియా కార్యదర్శి వి. ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ పత్తి సాగులో పెట్టిన పెట్టుబడులు కూడా రాక కౌలు రైతులు అప్పుల పాలవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సదాశివపేట మునిపల్లి మండలంలో పత్తి కౌలు రైతులు పెద్దఎత్తున ఉన్నారని, ఆ రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) నాయకులు బి యాదవరెడ్డి, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కె. రాజయ్య, నాయకులు, అశోక్, బాల రాజు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ముస్లిం మైనారిటీలకు అండగా నిలబడతా

- ఎమ్మెల్యే జారె ఆదినారాయణ



గుండుగుల పల్లి అక్టోబర్ 30 (ప్రజాక్షేత్రం):

ముస్లిం మైనారిటీలు నియోజకవర్గ వ్యాప్తంగా ఎదుర్కొంటున్న సమస్యలు అలాగే త్వరలో కాంగ్రెస్ ప్రభుత్వం అందించబోయే ఇందిరమ్మ ఇండ్లలో ముస్లిం మైనారిటీలలో అర్హులైన వారికి లబ్ధి చేకూరేలా చూడాలని ముస్లిం మైనారిటీలకు అన్యాయం జరగకుండా ఇందిరమ్మ ఇండ్లు కేటాయించాలని ఎమ్మెల్యేకి మైనారిటీ ప్రధాన కార్యదర్శి సయ్యద్ సర్ధార్ ఆధ్వర్యంలో వినతి పత్రం అందించారు. ముష్టిబండ గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న మసీద్ నిర్మాణానికి సహకరించాలని అలాగే నియోజకవర్గ వ్యాప్తంగా శిదిలావస్థలో ఉన్న మసీద్ లు షాదీఖానాలు అభివృద్ధికి నిధులు కేటాయించాలని ఎమ్మెల్యేని కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముస్లిం మైనారిటీల అభివృద్ధికి కృషి చేస్తానని మైనారిటీల సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని అలాగే ముష్టిబండలో నూతనంగా నిర్మించే మసీదు నిర్మాణానికి సహకరిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో అశ్వారావుపేట నియోజకవర్గ మైనారిటీ ప్రధాన కార్యదర్శి సయ్యద్ సర్దార్, జిల్లా నాయకులు షేక్ గఫార్, దస్తగీర్, జానీ మియా, హబీబ్, ఎన్ ఐ ఎస్ యు నాయకులు షేక్ బాజీ బాబు తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణాన్ని కాపాడాలని ఆదివాసి నాయుకులు తంబల్ల రవి డిమాండ్

- అక్రమ కలప దందా ముఠాల పై చర్యలు తీసుకోవాలంటీ దమ్మపేట ఫారెస్ట్ రేంజర్‌కి వినతి పత్రం
- అర-కొరా అనుమతులతో పక్క రాష్ట్రాలకు తరలి వెళుతున్న కలపను అరికట్టాలి



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అక్టోబర్ 30(ప్రజాక్షేత్రం):

అశ్వరావుపేట నియోజకవర్గం వ్యాప్తంగా మారు మూల గ్రామాల నుంచి కొన్ని వందల టన్నుల కలప ట్రాక్టర్, లారీలలో ఇతర రాష్ట్రాలకు తరలిస్తున్నటువంటి కలప దందా ముఠాలను అరికట్టాలి, పర్యావరణాన్ని కాపాడాలి, ఏజెన్సీ ప్రాంతంలో గిరిజనులకు తులమో, పలమో ఆశ చూపి అర కొర అనుమతులతో జీడి కలపతో పాటు ఇతర కలపను కూడా పక్క రాష్ట్రాలకు తరలిస్తున్నారు. భవిష్యత్తులో వృక్షాలు అంతరించి పోయే అవకాశం ఉన్నది కావున పర్యావరణాన్ని పరిరక్షించే విధంగా ఈ కలప దందా ముఠాలను అరికట్టాలని, ఎవరైతే కలప తరలింపు చర్యలకు పాల్పడుతున్నారో వారి పై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదివాసి నాయకులు తంబల్ల రవి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ నాయుకులు తంబళ్ల రవి, కారం నాగేంద్ర బాబు పాల్గొన్నారు.

## నవంబర్ 02న రాష్ట్ర ముఖ్యమంత్రి జిల్లాకు రాక!

- 100 రోజుల ప్రణాళిక, ఇతర అభివృద్ధి ప్రాజెక్టులపై జిల్లా అధికారులతో నేరుగా సమీక్ష
- నివేదికలను సిద్ధం చేసుకోవాలని అధికారులను ఆదేశించిన కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్




విశాఖపట్టణం, అక్టోబర్ 30(ప్రజాక్షేత్రం):

ప్రాథమిక సమాచారం ప్రకారం నవంబర్ 02వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి జిల్లాకు రానున్నారని, దానిలో భాగంగా జిల్లాలో చేపట్టిన అభివృద్ధి ప్రాజెక్టులు, 100 రోజుల ప్రణాళిక తదితర అంశాలపై సమీక్షించనున్నారని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ తెలిపారు. అధికారులంతా ఆయా శాఖల పరిధిలో ఇప్పటి వరకు చేపట్టిన అభివృద్ధి పనులు, 100 రోజుల ప్రణాళికలో చోటు కల్పించిన అంశాలు, ప్రగతి నివేదికలను సిద్ధం చేసుకోవాలని, అన్ని రకాలుగా సంసిద్ధంగా ఉండాలని సూచించారు. ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో కలెక్టరేట్ మీటింగు హాలులో బుధవారం జిల్లాలోని అన్ని విభాగాల అధికారులతో ప్రాథమిక సమీక్ష నిర్వహించారు. ఒక్కో విభాగం తాలూక నివేదికలను పరిశీలించారు. మార్పులు చేర్పులపై సూచనలు చేశారు. జిల్లా ప్రగతికి సంబంధించిన అంశాలకు ప్రాధ.

## అంగరంగ వైభవంగా జరిగిన ఉపేంద్ర బాబు జన్మదిన వేడుకలు

విశాఖపట్నం, అక్టోబర్ 29(ప్రజాక్షేత్రం):




యంగ్ టైగర్, మిలీనియం హీరో కంచర్ల ఉపేంద్ర బాబు జన్మదిన వేడుకలు విశాఖలో ఘనంగా జరిగాయి. డాబాగార్డెన్స్ అల్లూరి సీతారామరాజు విజ్ఞాన కేంద్రంలో నభూతో నభవిష్యతి అన్న చందాన వేడుకలు నిర్వహించారు. కుటుంబ సభ్యులు, అభిమానులు సమక్షంలో ఉపేంద్ర బాబు భారీ కేక్ ను కట్ చేసి వారితో అనందాన్ని పంచుకున్నారు. అనంతరం ఉపేంద్ర బాబుకు పలువురు పుష్ప గుచ్చాలు అందించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అభిమానులు గజమాలతో సత్కరించారు. ఈ సందర్భంగా ఉపేంద్ర బాబు నటించిన కంచర్ల, ఉపేంద్ర బి పార్మసి, ఐపీసీ 369, అనగనగా కథలో, ఉపేంద్ర గారి అడ్డా, 1920 భీమినిపట్నం, వధ, (ఒక దీరుడు కథ), విక్రమ్ కె దాస్, చిత్రాల టీజర్స్ ను ప్రముఖల సమక్షంలో విడుదల చేశారు. ఈ సందర్భంగా కాగా ఉపేంద్ర 9వ చిత్రాన్ని ప్రముఖ దర్శకులు గంగిరెడ్డి తీస్తుండగా, 10వ చిత్రాన్ని ఆంధ్రప్రదేశ్ ఫిల్మ్ ఇండస్ట్రీస్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ తీయడానికి ముందుకు వచ్చింది. అనంతరం ఆంధ్రప్రదేశ్ ఫిల్మ్ ఇండస్ట్రీస్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ చైర్మన్, ఉపకార చార్టిబుల్ ట్రస్ట్ అధినేత, సినీ నిర్మాత కంచర్ల అచ్యుతరావు మాట్లాడుతూ తన చిత్రాల్లో విశాఖ కళాకారులకు పెద్ద పీట వేసినట్టు చెప్పారు. సినీ నటులు ఉపేంద్ర బాబు మాట్లాడుతూ ప్రేక్షకులు తన చిత్రాలను ఆదరించాలన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అహుతులను సమ్మోహన పరిచాయి. కార్యక్రమంలో కంచర్ల సుబ్బలక్ష్మి, కంచర్ల సునీత, జాతీయ జర్నలిస్టుల సంఘం కార్యదర్శి గంట్ల శ్రీనుబాబు, యాద కుమార్, ఉపకార్ ట్రస్ట్ మేనేజర్ సుధీర్, నాగు, అరుణ, జె ఎం నెహ్రూ, రాజేంద్ర ప్రసాద్, జనార్ధన్, గెంబలి జగదీష్, కళాకారులు, కళాసంస్థల అధినేతలు, కంచర్ల కుటుంబ అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## మీడియా సహకారంతోనే నేరాల నియంత్రణ

- పోలీసు కమిషనర్ శంఖ బ్రత బాగ్చి
- ఘనంగా టి జే ఎఫ్ దీపావళి సంబరాలు



విశాఖ పట్నం, అక్టోబర్ 30(ప్రజాక్షేత్రం):

తెలుగు జర్నలిస్టు ఫోరమ్ (టి జే ఎఫ్) ఆద్వర్యంలో బుధవారం దీపావళి సంబరాలు అంగ రంగ వైభవంగా జరిగాయి. రైల్వే స్టేషన్ సమీపంలో గల రాయల్ రాయల్ ప్యాలస్ లో ఈ వేడుకలు జరిగాయి. ఈ కార్యక్రమంలో అతిథుల చేతుల మీదుగా జర్నలిస్టులకు దీపావళి బాన ఱ శంచా, హెల్మెట్, స్వీట్స్ పంపిణీ చేశారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న పోలీసు కమిషనర్ శంఖ బ్రతా బాగ్చి మాట్లాడుతూ, విశాఖలో నేరాలు అదుపులో ఉంచడానికి జర్నలిస్టుల సహకారంతో ముందుకు వెళ్తున్నాం అన్నారు. నేరాలు నిరోధించడంలో పోలీసులు మాదిరిగానే జర్నలిస్టులు కూడా తమ కథనాలు ద్వారా కృషి చేస్తున్నారు అని కొనియాడారు. నేరాల నియంత్రణలో మీడియా ప్రజలకు ఎప్పటికప్పుడు అవగాహన కల్పిస్తున్నారు అని ప్రశంసించారు. వాహన చోదకులు హెల్మెట్ ధారణ ద్వారా రక్షణ పొందుతారు అన్నారు. జర్నలిస్టులు విధిగా హెల్మెట్లు ధరిస్తే ప్రజలు కూడా ఆదర్శంగా తీసుకుంటారు అన్నారు. టి జే ఎఫ్ సంస్థ జర్నలిస్టులకు హెల్మెట్ల పంపిణీ వంటి సేవలు అందించడం అభినందనీయం అన్నారు. సైబర్ నేరాల విషయంలో ప్రజలు సకాలంలో ఫిర్యాదు చేస్తే బ్యాంక్ ఖాతా స్తంభింప చేస్తాం అన్నారు. మన ఫోన్ నంబర్లను సైబర్ నేరగాళ్ళు సేకరించారు అని సీపీ గుర్తు చేశారు. క్షత గాత్రులను సకాలంలో ఆస్పత్రులకు తరలించేలా తోటి ప్రజలు సాయం చేయాలి అని కోరారు. ప్రముఖ నిర్మాత, ఉపకార్ చారిటబుల్ ట్రస్ట్ అధినేత కంచర్ల అచ్యుత రావు మాట్లాడుతూ, నిత్యం ప్రజల్లో వుండే జర్నలిస్టులకు రక్షణ వుండాలనే ఉద్దేశంతో హెల్మెట్లు అందజేయడం జరిగింది అని అన్నారు. జర్నలిస్టులకు ఎటువంటి సహకారం కావాలన్నా అందుబాటులో ఉంటానని చెప్పారు. త్వరలోనే జర్నలిస్టులకు వైద్యం కోసం ఉపకార్ చారిటబుల్ ట్రస్ట్ తరపున ఒక ప్రత్యేక ఖాతా ద్వారా 10 లక్షలతో నిధి ఏర్పాటు చేస్తాం అన్నారు. అనంతరం అతిథులను నిర్వాహకులు శాలువ, జ్ఞాపి క లతో ఘనంగా సత్కరించారు. తెలుగు జర్నలిస్టు ఫోరమ్ వ్యవస్థాపక అధ్యక్షుడు పి. ఈశ్వర్ చౌదరి మాట్లాడుతూ, దీపా వళి పండగ జర్నలిస్టుల కుటుంబాల్లో ఆనందం నింపాలి అని కోరారు. జర్నలిస్టులకు హెల్మెట్లు అందజేసిన ప్రముఖ నిర్మాత కంచర్ల అచ్యుత రావుకి ఆయన ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకుడు, అరకు పార్లమెంట్ ఇన్చార్జి పరశురామ రాజు, జన సేన పార్టీ ఉత్తరాంధ్ర ఇంఛార్జి నాగ లక్ష్మి చౌదరి, జన సేన పార్టీ డాక్టర్స్ సెల్ చైర్మన్ బొడ్డే పల్లి రఘు, వైసిపి నేత దొడ్డి కిరణ్, టి జే ఎఫ్ నంద కుమార్, కార్య వర్గ సభ్యులు, అధిక సంఖ్యలో జర్న లిస్టులు పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వాముల పాదయాత్ర



సంగారెడ్డి జిల్లా అక్టోబర్ 30( ప్రజాక్షేత్రం)

సంగారెడ్డి జిల్లా హత్నూర మండలం నస్తీపూర్ రామాలయం నుండి ఆంజనేయులు గురుస్వామి ఆధ్వర్యంలో అయ్యప్ప స్వాములు పాదయాత్రగా వెళ్లి చాముండేశ్వరి అమ్మవారిని దర్శించుకున్నారు. నస్తిపూర్ రామాలయం నుండి చిట్కుల్ చాముండేశ్వరి ఆలయం వరకు సుమారు 34 కిలోమీటర్లు పాదయాత్రగా వెళ్లి అమ్మవారిని దర్శించుకుని అయ్యప్ప స్వాములు మొక్కలు చెల్లించుకున్నట్లు తెలిపారు. ఈ పాదయాత్రలో అంజన్న గురుస్వామి సన్నిధానం అయ్యప్ప భక్తులు పాల్గొన్నారు

## టపాసుల దుకాణాలకు అనుమతి తప్పనిసరి

- హత్నూర మండల ఎస్సై కే శుభాష్




సంగారెడ్డి జిల్లా అక్టోబర్ 29 (ప్రజాక్షేత్రం)

సంగారెడ్డి జిల్లా హత్నూర మండల వ్యాప్తంగా దీపావళి సందర్భంగా మండల వ్యాప్తంగా ఏర్పాటు చేసిన టపాసుల దుకాణాలకు దుకాణదారులు సంబంధిత మండల స్థాయి గ్రామాలలో విలేజిలో పోలీస్ అధికారి వద్ద అనుమతులు తప్పని సరిగా తీసుకోవాలని హత్నూర ఎస్సై కే, సుభాష్ అన్నారు. ఆయన మాట్లాడుతూ అనుమతులు లేకుండా దుకాణాలు నెలకొల్పితే నెక్స్ పోజివ్ యాక్టివ్ 1884 రూల్స్1993 సవరణ 2008 ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై కే,సుభాష్ హెచ్చరించారు.

## పెండింగ్ వేతనాలు చెల్లించాలని ధర్నా



మద్దూరు పట్టణం: అక్టోబర్ 30 (ప్రజాక్షేత్రం):

నారాయణపేట జిల్లా మద్దూరు మండలంగ్రామపంచాయతీ కార్మికుల పెండింగ్ ఉన్నవేతనాలు విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ బుధవారం టి యు సి ఐ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు అనంతరం ఎంపీడీవోకు వినతి పత్రం అందించారు జిల్లా అధ్యక్షులు నర్సింలు మాట్లాడుతూ పంచాయతీ కార్మికులకు ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపులో మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. పి ఆర్ సి నివేదిక మేరకు వేతనాలు ఇవ్వాలని కోరారు.

## కింగ్ జార్జి ఆసుపత్రి ఆపరేషన్ థియేటర్ అసిస్టెంట్ అంగటి ఈశ్వరరావు పదవీవిరమణ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే వంశీ కృష్ణ శ్రీనివాస్

విశాఖప్నం అక్టోబర్ 30(ప్రజాక్షేత్రం):

30 ఏళ్లు కింగ్ జార్జి ఆసుపత్రిలో ఆపరేషన్ థియేటర్ అసిస్టెంట్ గా పని చేసిన అంగటి ఈశ్వరరావు ఈ నెల లో పదవీవిరమణ చేస్తున్న నేపథ్యంలో కె.జి.హెచ్ ఎంప్లాయీస్ యూనియన్ నాయకులు ఏర్పాటు చేసిన సన్మానసభకు ముఖ్య అతిథులుగా విశాఖ దక్షిణ నియోజకవర్గం శాసన సభ్యులు వంశీ కృష్ణ శ్రీనివాస్ , కె.జి.హెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ పి. శివానంద్ మరియు యూనియన్ అధ్యక్షులు నమ్మి అప్పారావు సమక్షంలో ఈశ్వర రావు దంపతులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వంశీ కృష్ణ శ్రీనివాస్ థియేటర్ అసిస్టెంట్ ఈశ్వరరావు గారి చేసిన వృత్తిపరమైన సేవలను అభినందిస్తూ నిండు నూరేళ్ళు ఆయురారోగ్యాలతో కుటుంబ సభ్యులతో కలిసి ఆనందంగా గడపాలని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు,కూటమి నాయకులు,సహా ఉద్యోగులు పాల్గొన్నారు..



# ఉల్లి రైతుల బాధ ఊహకందనిది

- కర్నూల్ మార్కెట్ యార్డ్ నందు ఉల్లి రైతులు పడుతున్న కష్టాలు
- రైతుల కష్టాలను అడిగి తెలుసుకున్న వైఎస్ఆర్సిపి నంద్యాల జిల్లా అధ్యక్షులు పాణ్యం మాజీ ఎమ్మెల్యే శ్రీ కాటసాని రాంభూపాల్ రెడ్డి



**కర్నూల్ అక్టోబర్ 30 ( ప్రజాక్షేత్రం )**

కర్నూల్ మార్కెట్ యార్డ్ నందు ఉల్లి రైతులు పడుతున్న కష్టాలను అడిగి తెలుసుకున్న పాణ్యం మాజీ ఎమ్మెల్యే శ్రీ కాటసాని రాంభూపాల్ రెడ్డి ...అనంతరం రైతులతో ముఖాముఖి అయ్యి రైతు కష్టాలు విన్నారు.అనంతరం మీడియాతో మాట్లాడిన పాణ్యం మాజి ఎమ్మెల్యే శ్రీ కాటసాని రాంభూపాల్ రెడ్డి మా ప్రభుత్వంలో ప్రతి పంట మేము కొనుగోలు చేశాం ఈ ప్రభుత్వం లో రైతులు ఎక్కువగా కష్టాలు పడుతున్నారు.. రైతులు అధికారులు అడిగితే ఎక్కువ మొత్తంలో సరుకు వచ్చింది అంటున్నారు. అది సమస్యగా చెప్తున్నారు. ఇక్కడ 35 వేల క్వింటాలు కొనుగోలు కెపాసిటీ ఉంది. ఇక్కడ 10% లేదా 15% ఎక్సెస్ ఉదయం 10 గంటలనుండి రాత్రి 12:30 వరకు కొనుగోలు చేసి రైతులు అన్యాయం జరగకుండా చూడాలి ....కానీ అది చేయకుండా రైతులను మభ్య పెట్టడానికి ఎలక్షన్ ముందర ఆ మాట ఈ మాట చెప్పారు..మా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ గవర్నమెంట్ లో గత ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి గారు ఉన్నంతవరకు రైతులకు రైతు భరోసా 13,500/- దానితోపాటు క్రాప్ ఇన్సూరెన్స్ నష్టపోయిన వారికి ఇచ్చాము..రైతు భరోసా కేంద్రంలో రైతులకు కావాల్సిన మందులు కావాలంటే రైతు భరోసా కేంద్రంలోని సరఫరా చేసేవాళ్లం కానీ ప్రభుత్వం రైతు భరోసా లేదు ఇన్పుట్ సబ్సిడీ పోయింది..చివరికి పండించిన పంట కూడా రైతు అమ్ముకొని స్థితిలో రైతులు ఉన్నారు.. వైసిపి గవర్నమెంట్ లో ఎక్కడైనా రైతులు పంటను అమ్ముకోలేకపోతున్నారు అటువంటి వాళ్ళు డైరెక్ట్ గా మార్కెట్ తో మాట్లాడి న్యాయం చేసిన ఘనత మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గారిది అన్నారు...ఇప్పుడు చాలామంది రైతులు అన్యాయం అయిపోతున్నారు..ఎలక్షన్ల ముందర మాటలు చెప్పి ఓట్లు వేయించుకున్నారు రైతుల గురించి ఆలోచన లేదు ఈ ప్రభుత్వంలో రైతులు ఎక్కువగా కష్టపడుతున్నారు... గిట్టుబాటు ధర లేదు రైతు భరోసా లేదు ఇన్పుట్ సబ్సిడీ లేని పరిస్థితి..“ ఈ తెలుగుదేశం నాయకులు అందరూ లిక్కర్ షాపులలో చాలా బిజీ అయిపోయారు మీ బిజీ వదిలి రైతుల కోసం వచ్చి రైతులకు జరిగే అన్యాయం చూసి గిట్టుబాటు ధర లేకపోయినా పండించిన పంట కూలీలు కోతలు ట్రాన్స్పోర్ట్ ఖర్చులు వచ్చే విధంగా రైతుల దగ్గర కొనుగోలు చేసి రైతులకు న్యాయం చేయాలని అన్నారు...ఇటువంటి రైతులు పంటలు ఎక్కువగా పండిస్తే త్వరగా కొనుగోలు చేయాలని అని డిమాండ్ చేశారు అవసరమైతే రైతులతో కలిసి న్యాయం కోసం పోరాటం చేస్తామని నంద్యాల జిల్లా అధ్యక్షులు మరియు పాణ్యం మాజీ ఎమ్మెల్యే శ్రీ కాటసాని రాంభూపాల్ రెడ్డి అన్నారు రైతులు పడుతున్న కష్టాలను కాటసాని రాంభూపాల్ రెడ్డి గారితో చెప్పిన పాయింట్స్ : గత ఐదు సంవత్సరాల వైసీపీ ప్రభుత్వంలో ఒక్కరోజు కూడా మార్కెట్ యార్డులో సరుకు ఎక్కువ రోజులు నిల్వ ఉండేది కాదు. ఈ తెలుగుదేశం ప్రభుత్వం వచ్చాక మార్కెట్ యార్డ్ లో పది రోజుల నుండి ఇక్కడ ఉన్నాము. మమ్మల్ని పట్టించుకునే నాధుడు లేడు.. తినడానికి తెచ్చుకున్న డబ్బులు అయిపోయాయి అంటూ ఆవేదన చెందుతున్న రైతులు “ఉల్లి రోజు పెరిగేకొద్దీ కూలిపోయే పరిస్థితి ఉంది లక్షల రూపాయలు పెట్టుబడి పెట్టి గిట్టుబాటు ధర లేక ఆందోళన చెందుతున్నామన్నారు. పండించిన ఉల్లి పంటకు సరైన ధర లేదు అది పక్కన పెడితే మేము పొలంలో పంటకు కోతకు పెట్టిన కూలీలైన వస్తాయో లేదో అనే స్థితిలో రైతులు ఉన్నామన్నారు మాకు ఎలాగైనా ఈ ప్రభుత్వం కొనుగోలు చేసి గిట్టుబాటు ధర ఇచ్చేలా చేయాలి అని రైతుల ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



## పెద్దేముల్ మండల నూతన వెటర్నరీ డాక్టర్ గా శ్రీ దీప్తి:



**పెద్దేముల్ అక్టోబర్ 30(ప్రజాక్షేత్రం):**

పెద్దేముల్ మండల నూతన పశు వైద్యురాలిగా శ్రీ దీప్తి నియామకమయ్యారు. ఈ మేరకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... పశువులకు ఏమైనా వ్యాధులు సంక్రమించినప్పుడు నిర్లక్ష్యం చేయకుండా పశు వైద్యశాలకు తీసుకురావాలని ఆమె సూచించారు. ప్రధానంగా శీతాకాలంలో పొగ మంచు, చలి గాలుల తీవ్రత వల్ల పాడి పశువులు, దూడలు వ్యాధులకు లోనయ్యే అవకాశం ఉంటుందని తెలిపారు. కాబట్టి పాడి పశువులతో పాటు దూడలకు కూడా వ్యాధి నిరోధక టీకాలను వేయించుకోవాలని సూచించారు. ఒకవేళ వ్యాధికి లోనైనట్లయితే అలాంటి పశువులను వేరే ఒకచోట కట్టేసి, చికిత్స అందిస్తే ఎలాంటి ప్రమాదం ఉండదని తెలియజేశారు. ముఖ్యంగా శీతాకాలంలో పాడి పశువులు నీటిని తక్కువ తీసుకొని దాన ఎక్కువ తినే అవకాశం ఉంటుంది కాబట్టి, మొక్కజొన్నలో పోషకాలు సమృద్ధిగా ఉంటాయి కాబట్టి మొక్కజొన్న దానను అందించే విధంగా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

## పొలం పిలుస్తోంది



**ఓర్వకల్ : అక్టోబర్ 30( ప్రజాక్షేత్రం )**

ఓర్వకల్ మండలంలో.ఉయ్యాలవాడ మరియు ఉప్పలపాడు గ్రామాలలో పొలం పిలుస్తుంది కార్యక్రమం వ్యవసాయ శాఖ మరియు అనుబంధ శాఖల ఆధ్వర్యంలో నిర్వహించడమైనది. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి మాట్లాడుతూ రబిలో లోన్ తీసుకొని రైతులు నోటిఫై చేసిన పంటలకు ప్రీమియం చెల్లించి ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజనకు అర్హత పొందవలని తెలియజేశారు దీనికి గాను రబిలో ఎకరాకు శనగ పంటకు 420,వరికి 630, జొన్నకు 297, వేరుశనగ కు 480, ఉల్లికి 1350, అలాగే వాతావరణ ఆధారిత బీమా లో టమోటాకు ఎకరాకు 1500 రూపాయల ప్రకారం ప్రీమియం చెల్లించాలని తెలియజేశారు. రుణాలు తీసుకునే రైతులు బ్యాంకులో ప్రీమియం చెల్లిస్తాయని తెలియజేశారు.రుణాలు తీసుకొని రైతులు మీ సమీప కామన్ సర్వీస్ కేంద్రాలలో లేదా రైతు సేవ కేంద్రంలో ప్రీమియం ప్రీమియం చెల్లించవచ్చని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఏ.ఈ.ఓ భాస్కర్, రైతు సేవా కేంద్ర సిబ్బంది రవి కుమార్ ,వెంకటేష్ , మరియు గ్రామ రైతులు పాల్గొన్నారు

## పెద్దేముల్ మండల నూతన తహసిల్దార్గా వెంకటేశ్ ప్రసాద్

- ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటా



**పెద్దేముల్ అక్టోబర్ 30(ప్రజాక్షేత్రం):**

పెద్దేముల్ మండల నూతన తహసిల్దార్ గా వెంకటేష్ ప్రసాద్ బుధవారం బాధ్యతలు చేపట్టారు. ఈ మేరకు వెంకటేశ్ ప్రసాద్ ను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ సందర్భంగా ఎమ్మార్వో మాట్లాడుతూ... ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ, ప్రజలకు జవాబుదారీగా ఉంటానని ఆయన పేర్కొన్నారు. ఏదైనా సమస్యతో కార్యాలయానికి వచ్చిన వారితో..సమస్యను అడిగి తెలుసుకుని, సత్వరమే న్యాయం చేసే విధంగా కృషి చేస్తానని స్పష్టం చేశారు. ఈ క్రమంలో మండల ప్రజలకు, నాయకులకు ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు.

## పొదుపు రుణాలు కావాలంటే ఐక్య సంఘ లీడర్లకు ,ఆర్ పి , సి. ఓకు ముడుపులు చెల్లించాల్సిందేనని మెప్మా ఎ ఓకు వినతి పత్రం ఇచ్చిన ఏపీ మహిళా సమాఖ్య

**కర్నూలు అక్టోబర్ 30( ప్రజాక్షేత్రం)**

పొదుపు రుణాలు కావాలంటే ,ఐక్య సంఘ లీడర్లకు ,ఆర్ పి , ముడుపులు సర్వసాధారణం అయిపోయినాయి అని వీటిని అరికట్టాలని ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య(NFIW) ఆధ్వర్యంలో మెప్మా ఏవో ఆసిఫ్ని కలిసి పొదుపు సంఘంలో జరుగు తున్న అక్రమ వసూళ్లపై వినతిపత్రం సమర్పించడం జరిగింది ఈ కార్యక్రమంలో ఏపీ మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఎస్ గిడ్డెమ్మ, పి శ్రావణి రెడ్డి, మరియు నగర కార్యదర్శి వి. భారతి కలసి వినతి పత్రం సమర్పించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం గ్రామీణ పట్టణ ప్రాంతాలలో పేదరిక నిర్మూలన కోసం పదిమంది మహిళలను ఒక గ్రూపుగా ఏర్పాటు చేసి వారు ప్రతినెల బ్యాంకులలో పొదుపు చేస్తూ ఉండడం ద్వారా వారికి కొంతకాలం తర్వాత బ్యాంకు ద్వారా రుణాలు మంజూరు చేసి వారు ఆర్థికంగా ఎదుగుటకు స్వయం ఉపాధి పొందుటకు అదేవిధంగా అవసరాలు తీర్చుకొనుటకు మంజూరు చేస్తారు ఈ విధంగా సీనియారిటీ పెరిగే కొలది అంచలంచలుగా ఎక్కువ మొత్తంలో తక్కువ వడ్డీకే రుణాలు ఇచ్చి వారి ఎదుగుదలకు ప్రోత్సహిస్తుంది ఈ విధంగా కొన్ని గ్రూపుల పైన ఐక్య సంఘాల లీడర్లుగా ఆర్పీలుగా కొంతమందిని నియామకం చేస్తారు వీరి విధానాలు సంఘాలు సక్రమంగా రుణాలు కడుతున్నాయా లేదా చూసి వారికి రుణాలు మంజూరు చేసే బాధ్యత తీసుకుంటారు పొదుపు సంఘాల లీడర్లు కేవలం సంఘ సభ్యులతో డబ్బులు వసూలు చేసి బ్యాంకుల్లో జమ చేసే బాధ్యత మాత్రమే అయితే వీరికి రుణాలు మంజూరు చేయించే బాధ్యత వీరి పైన ఉన్న ఆర్పీలు సీసీలు బాధ్యత తీసుకుంటారు అయితే ఇదే అదనుగా భావించినటువంటి ఆర్పీలు పై అధికారులు పొదుపు సంఘాల లీడర్ల పైన ఒత్తిడి తెచ్చి మీకు లోన్లు కావాలంటే కొంత



సొమ్మును పై అధికారులకు చెల్లించాలని వారితో డబ్బులు వసూలు చేస్తున్నటువంటి పరిస్థితులు కోకొల్లలు ఉన్నాయి ఈ విషయాన్ని పై అధికారులకు పలుమార్లు విన్నవించిన పెడచెవిన పెడతా ఉన్నారు పొదుపు సంఘాల నీటివి పేదరికం నిర్మూలించేవిగా ఉండాలని పై అధికారులకు ఆర్పి లకు డబ్బులు దండుకునే సంస్థలుగా ఉండరాదని వారు హెచ్చరించారు ఇప్పటికైనా బ్యాంకు అధికారులు పొదుపు సంఘాల లీడర్లకే రుణాలు స్వయంగా తీసుకునే అవకాశాలు కల్పించాలని ఒకవేళ వారిద్వారానే రుణాలు మంజూరు చేసిన ఎడల డబ్బులు వసూలు చేయకుండా జాగ్రత్తలు వహించాలని లేనిపక్షంలో పొదుపు సంఘాలను కూడగట్టుకొని ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్యగా మెప్మా కార్యాలయం ముందు ఆందోళన చేస్తామని ఈ సందర్భంగా వారు తెలియజేశారు ఈ సందర్భంగా ఏవో అసిఫ్ సార్ గారు స్పందిస్తూ ఎవరైనా ఆర్పీలు గాని సి ఓ లు గానీ వారిపై అధికారులు గానీ పొదుపు లీడర్ల దగ్గర డబ్బులు డిమాండ్ చేసిన ఎడల మా దృష్టికి తీసుకొస్తే వారిపై తక్షణమే చర్యలు తీసుకుంటామని వారు హామీ ఇచ్చారు.

## మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఇంటింటి సర్వేపై సమావేశం



**నర్సాపూర్ నియోజకవర్గం అక్టోబర్ 30( ప్రజాక్షేత్రం)**

మెదక్ జిల్లా నర్సాపూర్ నియోజకవర్గ కొల్చారం మండలం కేంద్రంలోని ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో కృష్ణవేణి అధ్యక్షతన సామాజిక, ఆర్థిక, విద్యా, ఉద్యోగ, రాజకీయ, కులాల సర్వే (సమీకృత గృహ కుటుంబ సర్వే)పై ఎన్యూమరేటర్లకు మండల స్థాయి ఓరియంటేషన్ కార్యక్రమం ఈనెల 6న సర్వే నవంబర్ 18 వరకు ఉంటుందని అన్నారు ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి డీ ఈ ఓ ఎంపీడీవో కృష్ణవేణి ఎమ్మార్వో గఫర్ మియా ఏపీవో మైపాల్ రెడ్డి ఎం పి స్ ఓ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు పాల్గొన్నారు

## “అయ్యప్ప పూజ విధానము” పుస్తకం ఆవిష్కరించిన స్వాములు



**కుత్బుల్లాపూర్ అక్టోబర్ 30 (ప్రజాక్షేత్రం)**

సీనియర్ జర్నలిస్ట్ కోడెం గోపి గురుస్వామి రచన చేసిన అయ్యప్ప పూజ విధానము పుస్తకాన్ని స్థానిక శ్రీనివాసనగర్ కాలని అయ్యప్ప దేవాలయం చైర్మన్ కొలను చంద్రశేఖర్ గురుస్వామి బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అయ్యప్ప పూజావిధానము తో పాటు మాలదారుల నియమావళిని, దీక్షసమయం లో చేసే ఈ కఠోర నియమాల ఆచరణ వలన స్వాములకు ఆరోగ్య రీత్యా కలిగే ఉపయోగాలాగురించి ఈ పుస్తకం లో చక్కగా వివరించారని అని అన్నారు. స్వాములకు ఉచితంగా పంచేందుకు ముద్రనకు సహకరించిన వారికి రచయిత కృతజ్ఞతలు తెలిపాడు. కార్యక్రమం లో ఈనాటి అన్నదాత అబ్బురి సాయి, ఆలయకమిటి సభ్యులు, సన్నిదాన, ఇతర స్వాములు పాల్గొన్నారు.

## భీంగల్ ఎంపీడీవో కార్యాలయంలో ఇంటింటి సర్వే పై శిక్షణ సమావేశం

**భీంగల్ అక్టోబర్ :30(ప్రజాక్షేత్రం):**




భీంగల్ పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయంలో తెలంగా ణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సామాజిక, ఆర్థిక ,విద్య ,ఉపాధి రాజకీయ,కుల సర్వే సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేపై శిక్షణ కార్యక్రమం నిర్వహిం చడం జరిగిందని ఎంపీడీవో గంగుల సంతోష్ కుమార్ తెలిపారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ సర్వే ఏ విధం గా నిర్వహించాలో సూపర్వైజర్లకు , ఎన్యు మరేటర్లకు దిశ నిర్దేశం చేసినారు.సర్వే నిర్వహించినప్పుడు ఎన్యు మరేటర్లు కుటుంబాలతో మర్యాదపూర్వకంగా ఉండాలని వారు ఇచ్చిన సమాచారాన్ని గోప్యతను పాటించాలని తెలియజేస్తూ గ్రామస్థులకు ముందస్తుగా సమాచారం అందించాలని తెలిపి నారు.వచ్చే నెల నవంబర్ 1 నుండి నవంబర్ 3 వరకు ఎన్యు మరేటర్ లకు కేటాయించిన బ్లాక్ లో గల కుటుంబాలను గుర్తించి ఇండ్ల జాబితా తయారు చేసుకొని స్టిక్కర్లను అతి కించ డం తర్వాత నవంబర్ 6 నుండి నవంబర్ 18 వ తారీకు వరకు సర్వే నిర్వహించడం జరుగుతుందని తెలిపినారు.ఈ కార్య క్రమంలో తహసిల్దార్ షబ్బీర్,మున్సిపల్ కమీషనర్ వై.రామకృష్ణ ,ఎంపీఓ సయ్యద్ జావిద్ అలీ హాజరైనారు. ఉపాధ్యాయులు శేఖర్, రవీందర్, రఘువాస్ ఈ సర్వే పై శిక్షణను ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండలంలోని సూపర్వైజర్లు 16, ఎన్యుమరేట ర్లు 124 , మున్సిపాలిటీలో సూపర్వైజర్లు 3, ఏన్యుమరేటర్లు 42 మంది ఇంటింటి సర్వే పై శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్నారు.



## విద్యుదాఘాతంతో పాడి గేదె మృతి

**నర్సాపూర్ నియోజవర్గం అక్టోబర్, 30. (ప్రజాక్షేత్రం)**



మెదక్ జిల్లా నర్సాపూర్ నియోజకవర్గ శివ్వంపేట మండలం గూడూరు గ్రామానికిచెందిన బొట్టు కిషన్ గేదె తన పొలంలో బోరు వద్ద బుధవారం విద్యుత్తు తీగలకు తగిలి మృత్యువాత పడింది. పాడి గేదె మృతి చెందటంతో రైతు కిషన్ కు రూ. 1.20లక్షలు ఆస్తినష్టం జరిగింది. పది రోజుల కిందట రూ.1.20లక్షలకు కొనుగోలు చేసిన గేదె నిండు గర్భంతో మృతి చెంది ఉపాధి కోల్పోయిన రైతుకు ప్రభుత్వం విద్యుత్తు శాఖ ద్వారా నష్టపరిహారం అందించి ఆదుకోవాలని గ్రామస్తులు మాజీ వార్డు సభ్యుడు బోయిని నగేష్ కోరారు.

## మెదక్ జిల్లా ప్రజలందరికీ దీపావళి పండుగ సందర్బంగా శుభాకాంక్షలు



నర్సాపూర్ నియోజక వర్గం అక్టోబర్ 30 (ప్రజాక్షేత్రం)

మెదక్ జిల్లా ప్రజలందరికీ దీపావళి పండుగ సందర్భంగా శుభాకాంక్షలు తెలిపిన జిల్లా ఎస్.పి.శ్రీ. డి.ఉదయ్ కుమార్ రెడ్డి ఐ.పి.ఎస్ ఈ సంవత్సర కాలంలో ప్రజలందరు వారి కుటుంబ సభ్యులతో నిండు ఆయురారోగ్యాలతో మరియు సుఖ సంతోషాలతో గడపాలనిఅహంకారం, స్వార్థం, అసూయలతో కూడిన చీకట్లను పారద్రోలి మంచి దీపం " వెలిగించి పది మందికి వెలుతురును ఇవ్వాలని.పిల్లలు బాణ సంచాలు కాల్చేటప్పుడు కుటుంబ పెద్దలు దగ్గర ఉండి తగు జాగ్రత్తలు తీసుకొవాలని అన్నారు.శాంతి భద్రతలకు విఘాతం కలుగ కుండా అందరు సహకరించాలిఎల్లప్పుడు ప్రజలు మరియు పోలీస్ సిబ్బంది స్నేహ పూర్వకంగా మరియు సోదర భావంతో మెలగాలని శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే చట్టపరమైన చర్యలు ఉంటాయని అన్నారు.
మెదక్ జిల్లా పోలీస్ ఉన్నత అధికారి

## వికారాబాద్ జిల్లాలో దంచి కొట్టిన వాన



వికారాబాద్ అక్టోబర్ 30 (ప్రజాక్షేత్రం):

వికారాబాద్ జిల్లావికారాబాద్ జిల్లా కేంద్రంలో సుమారు రెండు గంటలు ఉరుముల మెరుపులతో దంచి కొట్టిన వాన ప్రయాణికులకు తీరా అంత రాయం ఏర్పడింది. జలమయమైన రోడ్లు ప్రజలకు తప్పని తిప్పలు....

## టీటీడీ నూతన పాలక మండలి సభ్యులుగా మల్లెల రాజశేఖర్ నంద్యాల జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు

- సీఎం చంద్రబాబు నాయుడుకి కృతజ్ఞతలు : మల్లెల రాజశేఖర్





ఓర్వకల్ : అక్టోబర్ 30 ( ప్రజాక్షేత్రం )

పుణ్యం క్షేత్రలలో ప్రసిద్ధి గాంచిన తిరుమల తిరుపతి దేవస్థానం కు కూటమి ప్రభుత్వం లో నూతనంగా 24 మంది సభ్యులతో కమిటీ ని ఏర్పాటు చేశారు నూతన కమిటీ లో సభ్యుడిగా నంద్యాల జిల్లా టీడీపీ అధ్యక్షులు మల్లెల రాజశేఖర్ ని నియమించడం జరిగింది. ఈ సందర్భంగా మల్లెల రాజశేఖర్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం సీఎం చంద్రబాబు నాయుడు నాపై నమ్మకం ఉంచి ఈ బాధ్యత ను ఇచ్చినందుకు కృతజ్ఞతలు తెలియజేసారు. అదేవిదంగా నియోజకవర్గం లోని టీడీపీ కార్యకర్తలు నాయకులు మల్లెల రాజశేఖర్ కు శుభాకాంక్షలు తెలియజేసారు.

## ఘనంగా బీసీ నేత డాక్టర్ పెబ్బిలి పుట్టిన రోజు



విశాఖపట్నం, అక్టోబర్ 30(ప్రజాక్షేత్రం):

రాష్ట్ర బీసీ నాయకుడు, రాష్ట్ర గాండ్ల తెలకుల సంఘం అధ్యక్షుడు, ప్రముఖ వ్యాపార వేత్త డాక్టర్ పెద్దిలి రవి కుమార్ పుట్టిన రోజు వేడుకలు ఘనంగా జరిగాయి. నగరంలోని ఫ్యాంక్షన్ హాల్ లో మంగళవారం జరిగిన ఈ వేడుకలకు ఎంతోమంది ప్రముఖ వ్యాపార వేత్తలు, పలువురు రాజకీయ నాయకులు హాజరై డాక్టర్ పెబ్బిలికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సింహాద్రప్పన్న పాదాల చెంత తన పుట్టిన రోజు వేడుకలు జరగడం తన అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు. కంఠంలో ప్రాణం ఉన్నంతవరకు బీసీల సంక్షేమం కోసమే పని చేస్తానని, ప్రభుత్వం నుంచి బీసీలకు అందాల్సిన పథకాల కోసం తాను విశేషంగా కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు.

# నవంబర్ 6న ఛలో తుక్కుగూడ...

- ఉమ్మడి రంగారెడ్డి జిల్లా మాదిగల దర్మయుద్ధ సన్నాహక సదస్సు విజయవంతం చేద్దాం..
- తాండూర్ నియోజకవర్గం నుంచి మాదిగ మరియు ఉప కులాల నిరుద్యోగులు విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొనాలి...
- ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు కోడిగంటి మల్లికార్జున్ మాదిగ...



పెద్దేముల్ అక్టోబర్ 30 (ప్రజాక్షేత్రం):

బుధవారం ఎమ్మార్పీఎస్ తాండూర్ నియోజకవర్గ ముఖ్య నాయకుల సమావేశం పెద్దేముల్ మండల కేంద్రంలో సీనియర్ నాయకులు జిల్లా ప్రధాన కార్యదర్శి స్వామిధాస్ మాదిగ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సమావేశంలో ఎమ్మార్పీఎస్ వికారాబాద్ జిల్లా అధ్యక్షుడు కొడీగంటి మల్లికార్జున్ మాదిగ హాజరై మాట్లాడుతూ ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణపై దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు ఇచ్చిన సానుకూల తీర్పును తెలంగాణ ప్రభుత్వం సిఎం రేవంత్ రెడ్డి స్వాగతించి అమలు చేస్తామని నిండు అసెంబ్లీలో మాటిచ్చి అవసరమైతే ఇప్పుడు ఇచ్చిన ఉద్యోగ నోటిఫికేషన్ లో కూడా ఆర్డినెన్స్ ద్వారా వర్గీకరణ అమలు చేస్తామని చెప్పు... మాట తప్పి మాదిగలకు ద్రోహం, అన్యాయం చేస్తున్నాడు మొన్న ప్రకటించిన డీఎస్సీ నియామకాల్లో మాదిగలకు తీరని అన్యాయం జరిగింది. వందల సంఖ్యలో టీచర్ ఉద్యోగాలు కోల్పోయాం... ఇలాంటివి మళ్ళీ పునరావతం కావద్దని ఇప్పుడు ఇచ్చే ఏ ఉద్యోగ నియామకాల్లో నైన ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ అమలు చేయాలని డిమాండ్ తో కాంగ్రెస్ ప్రభుత్వం - రేవంత్ రెడ్డి పై మరో పోరాటానికి సిద్ధం కాబోతున్న సందర్భంగా నవంబర్ 6న ఉమ్మడి రంగారెడ్డి జిల్లా మాదిగల ధర్మయుద్ధ మహాసభ నిర్వహించనున్నట్లు నాయకులు తెలిపారు. ఈ సభకి ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణమాదిగ ముఖ్య అతిథిగా హాజరవుతారు అని నాయకులు అన్నారు.కావున వికారాబాద్ జిల్లా వ్యాప్తంగా తాండూర్ నియోజకవర్గం నాలుగు మండలాల నుంచి అధిక సంఖ్యలో మాదిగ నిరుద్యోగులు విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశం ఎం ఎస్ పి జిల్లా ఉపాధ్యక్షులు బి. కృష్ణ మాదిగ, జింగుర్తి నర్సింలు మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా అధికార ప్రతినిధి ప్రకాష్ మాదిగ, జిల్లా కార్యదర్శి మహేందర్ మాదిగ, పెద్దేముల్ మండల సీనియర్ నాయకులు జి.గోపల్ మాదిగ, పెద్దేముల్ మండల విద్యార్థి నాయకులు జగదీష్ మాదిగ, యాలల్ మండల అధ్యక్షుడు సూర్య ప్రకాష్ మాదిగ, మోహన్ మాదిగ, తదితరులు పాల్గొన్నారు.

## బిక్కు బిక్కు మంటున్న వికలాంగులు అందరికీ ఉపాధి కల్పించండి

- జిల్లా శాఖ అధికారి DWO వినతిపత్రం అందజేశారు.



వికారాబాద్ అక్టోబర్ 30 (ప్రజాక్షేత్రం):

వికారాబాద్ జిల్లా వికారాబాద్ కలెక్టర్ కార్యాలయం పరిధిలోని జిల్లా అధికారి DWO వినతి పత్రం అందజేశారు.భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి వికారాబాద్ జిల్లా అధ్యక్షులు సుధీర్ ఆయన మాట్లాడుతూ. వికలాంగుల అందరికీ ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వండి. అవసరమైన పరికరాల కోసం ఎదురుచూస్తున్న వికలాంగులందరికీ ఇప్పించండి.వివిధ మండలాల్లో గ్రామాల్లో ఉపాధి లేక బిక్కు బిక్కుమంటున్న అనేకమంది వికలాంగులు, వికలాంగులకు ట్రై సైకిల్స్ త్రీ వీలర్, మోటార్ వెహికల్స్, వాహనాలు ల్యాప్టాప్స్ సంక క్రలు చార్జింగ్ ట్రై సైకిల్స్ లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రభుత్వం వెంటనే చర్య తీసుకోవాలని డిమాండ్. చేస్తున్నాం. లేనిచో ఉద్యమాన్ని మరింత ముందుకు తీసుకెళ్తాం.వివిధ మండల నాయకులు వివిధ గ్రామ అధ్యక్షులు,పోతురాజు అనురాధ, మంజుల తదితరులు పాల్గొన్నారు.

## చట్టం ముందు అందరు సమానులే.. ఎస్సై గిరి

- చట్టాన్ని కాపాడాల్సిన బాధ్యత మన అందరిదీ.



పెద్దేముల్ అక్టోబర్31(ప్రజా క్షేత్రం):

చట్టం ముందు అందరు సమానులే, చట్టపరమైన రక్షణ అందరికీ సమానంగా ఉండాలి అని ఎస్సై గిరి పేర్కొన్నారు. బుధవారం రాష్ట్ర ఎస్సీ కమిషన్ ఆదేశాల మేరకు పెద్దేముల్ మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ ఆవరణలో, పౌర హక్కుల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై గిరి మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరు భారత రాజ్యాంగంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కల్పించిన హక్కులను తెలుసుకొని, వాటిపైన అవగాహన పెంచుకోవాలని ఆయన సూచించారు. వీటన్నిటికీ ప్రధానమైన కారణం చదువు. ప్రతి ఒక్కరు ఉన్నత చదువులు చదివి సమాజంలో ఉన్నటువంటి అసమానతలను రూపుమాపాలంటే ఉన్నతంగా చదువుకోవాలని ఆయన సూచించారు. చట్టంలోని హక్కులను తెలుసుకోవాలంటే చదువుతోనే సాధ్యమవుతుందని స్పష్టం చేశారు. ముఖ్యంగా నేటి తరం తల్లిదండ్రులు పిల్లలకు ఉన్నత చదువులను అందించాలి. తద్వారా చట్టాల పైన అవగాహన ఏర్పడడంతో పాటు, అసమానతలను తొలగించవచ్చని అన్నారు.అదేవిధంగా భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 19 ప్రకారం ప్రతి ఒక్కరూ స్వేచ్ఛను అనుభవించాలని, కానీ శాంతి భద్రతలకు విఘాతం కలిగించకుండా, ఇతరులకు హాని కలిగించకుండా.. సత్ప్రవర్తనతో మెలగాలని ఆయన సూచించారు. అదేవిధంగా ఎవరైనా మనల్ని పీడనానికి గురిచేసి, వెట్టి చాకిరి బలవంతపు కార్యక్రమాలు చేయించినట్లయితే రాజ్యాంగంలో కల్పించిన ఆర్టికల్ 23 నిబంధన ప్రకారం న్యాయస్థానాల ద్వారా పీడనం నుంచి రక్షణ పొందొచ్చని తెలిపారు.అదేవిధంగా ప్రతి ఒక్కరూ వ్యక్తిగత దూషణలకు పోకుండా, నేరాలకు పాల్పడకుండా ఒకరికొకరు సోదర భావం కలిగి జీవించాలని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు మండల అధికారులు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## విజ్ఞానంతో చేసే పండగ దీపావళి బ్రహ్మకుమారి సోదరి రామేశ్వరి



దాబా గార్డెన్స్, అక్టోబర్ 30(ప్రజాక్షేత్రం):

విజ్ఞానంతో చేసే పండగ దీపావళి అని, జీవితంలో అంధకారం తొలగించే దీపావళి కార్తీక మాసం ఆరంభ శుభ సూచకమని బ్రహ్మకుమారి సోదరి రామేశ్వరి తెలియజేశారు.బుధవారం డాబాగార్డెన్స్‌లోని విజెఎఫ్ ప్రెస్క్లబ్ లో విలేకరుల సమావేశం నిర్వహించారు.ప్రజాపిత బ్రహ్మకుమారీస్ ఈశ్వరీయ విశ్వవిద్యాలయం విశాఖపట్నంలోని స్థానిక సేవా కేంద్రాలన్నింటి సారథ్యంలో జర్నలిస్టు సోదరీ సోదరులందరికీ దీపావళి శుభాకాంక్షలు బ్రహ్మకుమారి సోదరి రామేశ్వరి తెలిపారు. దీపావళి పండుగ ఆధ్యాత్మిక రహస్యాన్ని సందేశపూర్వకంగా ఇచ్చారు. ఈ సందర్భంగా బ్రహ్మ కుమారీస్ సంస్థ ప్రతినిధి రామేస్వరి మాట్లాడుతూ విజ్ఞానంతో చేసే పండగ దీపావళి అన్నారు. జీవితంలో అంధకారం తొలగించేదే దీపావళి సత్యం తెలిస్తేనే నిర్భయంగా వుండొచ్చునన్నారు. కార్తీక మాసం ఆరంభం కి శుభ సూచకం దీపావళి అన్నారు. మనిషిలో గల దుర్గుణాలు పోగొట్టేదే దీపావళి అన్నారు. నరక చతుర్దశి అంటే మనిషిలో ఉండే నరకం అన్నారు. వెలుగులో ఉండరాదని సాధనం చేసిన రాక్షసుడు నరకాసురుడుని వహించడమే దీపావళికి నాంది పలికిందని గుర్తు చేశారు. మంచి గుణాలు వుంటే మనిషీ దేవుడు అన్నారు. బాణశంచా కాల్చడం వల్ల జర్నలిస్టులు కుటుంబాల్లో దీపావళి వెలుగులు నింపాలని కోరారు. సింహా చలంలో రాజ యోగ ధ్యానం కేంద్రం, ఆస్పత్రి స్థాపన కోసం ప్రభుత్వ స్థలం కేటాయింపు కోసం సిఎం చంద్ర బాబు నాయుడును కలిసి వినతి పత్రం సమర్పించామన్నారు. ప్రజలకు విజ్ఞానం పెంచేలా మ్యూజియం ఏర్పాటు చేస్తామన్నారు.జాతీయ జర్నలిస్టుల సంఘం కార్యదర్శి సింహాచలం దేవస్థానం మాజీ ధర్మ కర్త గంట్లశ్రీను బాబు మాట్లాడుతూ జర్నలిస్టుల కుటుంబాల్లో దీపావళి ఆనందం నింపాలని కోరారు. సింహాచలంలో బ్రహ్మ కుమారిసే సంస్థ కేంద్రం ఏర్పాటు చేస్తే భక్తులకు మేలు జరుగుతుందన్నారు. ఈ సంస్థ ఏటా పలు పండగలు జర్నలిస్టుల సమక్షంలో ఘనంగా నిర్వహించడం అభినందనీయమన్నారు. వీజేఎఫ్ మాజీ ఉపాధ్యక్షుడు నాగరాజు పట్నాయక్ మాట్లాడుతూ, ఏటా పలు పండగలు జర్నలిస్టుల సమక్షంలో నిర్వహిస్తున్న బ్రహ్మ కుమారీస్ సంస్థకు ధన్య వాదాలు తెలిపారు. సనాతన ధర్మ వ్యాప్తికి సింహాచలంలో మ్యూజియం కోసం ప్రభుత్వ స్థలం కోసం సంస్థ చేస్తున్న ప్రయత్నాలకు మీడియా సహకారం కావాలన్నారు. దీపావళి పర్వదినం జర్నలిస్టుల జీవితాల్లో వెలుగులు నింపాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘమిత్ర సంస్థ సూరిబాబు, బ్రహ్మ కుమారీస్ సంస్థ సభ్యులు సిద్దు, సునీత, సత్యవతి, రష్మిక, పాల్గొన్నారు.అంతకు ముందు విధి విలాసం పత్రిక ఎడిటర్ చింతా ప్రభాకర్ మృతికి సంతాప సూచకంగా జర్న లిస్టులు మౌనం పాటించారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

- పులిమామిడి నవీన్ కుమార్ గుప్తా



నర్సాపూర్ నియోజకవర్గ. అక్టోబర్, 30. (ప్రజాక్షేత్రం)

నర్సాపూర్ నియోజవర్గం శివ్వంపేట మండల పరిధి చిన్న గొట్టుముక్కల గ్రామానికి చెందిన ఆటో డ్రైవర్ వాజిద్ అనారోగ్యంతో చికిత్స పొందుతూ చనిపోయిన విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పులిమామిడి నవీన్ గుప్తా 5000 రూపాయలు ఆర్థిక సాయం అంద జేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పాల్గొనడం జరిగింది

## భ్రహ్మనపల్లి భూత్ అధ్యక్షుడిని పరామర్ష

- బి జె పి రాష్ట నాయకులు వాల్దాస్ మల్లేష్ గౌడ్



నర్సాపూర్. అక్టోబర్, 30. (ప్రజాక్షేత్రం)

నర్సాపూర్ నియోజకవర్గ బ్రాహ్మణపల్లి గ్రామానికి చెందిన బిజెపి బూత్ అధ్యక్షులు మహేష్‌కి దురదృష్టవశాత్తు ఆక్సిడెంట్ లో కాలు విరిగిపోయినా విషయం తెలుసుకున్న బిజెపి రాష్ట్ర నాయకులు వాల్దాస్ మల్లేష్ గౌడ్ మహేష్‌ని పరామర్శించారు ఈ కార్యక్రమంలో మ బీజేవై ఎం నాయకులు ఉదయ్ గౌడ్ , నరసింహ చారి , గణేష్ తదితరులు ఉన్నారు

## గాలికుంటు వ్యాధి నివారణ



మాక్లూర్ (ప్రజాక్షేత్రం)

గాలికుంటు వ్యాధి నివారణకు మూగజీవాలకు టీకాలు వేయించాలని పశు వైద్యాధికారులు అన్నారు.మాక్లూర్ మండలం చిక్లీ గ్రామంలో బుధ వారం పశు వైద్యాధికారులు డా" కిరణ్ దేశ్ పాండే, డా" ఉమామ సాహెర్ ఆధ్వర్యంలో 223 పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా పశు వైద్యాధికారులు మాట్లాడుతూ....ప్రతి రైతు తమ పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయించాలని,ఈ వ్యాధి సోగిన పాడి పశువుల్లో పాల ఉత్పత్తి తగ్గుతుంది. అందుకే వ్యాధి వచ్చిన తరువాత వైద్యం చేయించుకోవడం కంటే ముందుగానే నివారణ టీకాలు వేయించాలని రైతులకు సూచించారు.ఈ కార్యక్రమంలో పశు వైద్య సిబ్బంది వినీత కళ్యాణి,అహ్మద్ పాష, శ్యామల ,పుష్ప ,మహేశ్వరి ,గోపాలమిత్రులు సుధీర్, సలీం, రైతులు పాల్గొన్నారు.

## రైతులు పండించిన అన్ని పంటలకు 500 రూపాయలు బోనస్ ఇవ్వాలి

- అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దుడ్డు గంగాధర్




ప్రజాక్షేత్రం:మాక్లూర్

మాక్లూర్ మండల గ్రామాలలో తక్షణమే కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి దళారుల నుండి రైతులను కాపాడాలని అన్ని పంటలకు 500 రూ" బోనస్ ఇవ్వాలని బుధవారం డిప్యూటీ తహసిల్దార్ కు అఖిల భారత రైతు కూలీ సంఘం ఏఐఎంఎస్ ఆధ్వరంలో వినతిపత్రం ఇచ్చారు. ఏఐకెఎమ్ఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి దుడ్డు గంగాధర్ మాట్లాడుతూ.... నెల రోజులుగా వస్తున్న పూర్తిస్థాయిలో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకపోవడం సిగ్గుచేటని కొన్ని గ్రామాలలో కొనుగోలు కేంద్రాలు లేకపోవడంతో రైతులు దళారులను ఆశ్రయిస్తున్నారు. ప్రభుత్వం సన్న రకానికి 500 రూపాయలు బోనస్ ఇస్తామని చెబుతుంది. దొడ్డు రకానికి కూడా 500 రూపాయలు బోనస్ ఇవ్వాలని స్వామినాథ సిఫార్సుల ప్రకారం అన్ని రకాల పంటలకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మద్దతు ధర కల్పించాలని రెండు పంటల కాలం దాటిన నేటికీ రైతులకు రైతు భరోసా ప్రభుత్వం ఇవ్వకపోవడం సిగ్గుచేటని అన్నారు. రైతు రుణమాఫీ పూర్తి స్థాయిలో రైతులకు అమలు కాలేదని తక్షణమే రైతులకు రుణమాఫీ పథకం అమలు చేయాలని అన్నారు. కొత్త రుణాలు సకాలంలో ఇవ్వాలని కల్తీ విత్తనాలు అరికట్టాలని పోడు భూములకు పట్టాలు ఇవ్వాలని కాంగ్రెస్ ప్రభుత్వం వంద రోజులు గడుస్తున్న ఆరు గ్యారెంటీల పథకాలను తక్షణం అమలు చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.కార్యక్రమంలో నాయకులు అబ్బయ్య, శివరాజ్, నరసయ్య, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు హారతులు..లక్ష్మి పూజలు

- నోములు, వ్రతాలకు నేడే ముఖ్యం



యాదాద్రి భువనగిరి,అక్టోబర్30ప్రజాక్షేత్రం:

చతుర్దశి నాడు వేకువజామునే తైలాభ్యంగన స్నానం చేసే సంప్రదాయం అనాదిగా వస్తున్నది. అంతేకాదు, నువ్వుల నూనెలో లక్ష్మీ కళలు ఆవహించి ఉంటాయి. చతుర్దశి తెల్లవారు జామున నువ్వులతో తలంటుకొని తలస్నానం చేస్తే లక్ష్మీప్రదం. నరక దుర్గతి నుంచి విముక్తి లభిస్తుందని పురాణాలు చెబుతున్నాయి. ప్రదోషకాలంలో దీపారాధన చేయాలి. ఈ దీపాలు లక్ష్మీకటాక్షం కలిగించడంతోపాటు పితృదేవతలకు నరకబాధను విముక్తిచేస్తాయని నమ్మకం.దీపావళి నాడు హారతులు ప్రధానమైన వేడుక. పుట్టింటికి వచ్చిన ఆడకూతుళ్లు ఇంట్లో ఉన్న మగవాళ్లందరికీ హారతులు ఇస్తారు. సంప్రదాయబద్ధంగా కొనసాగే ఈ ప్రక్రియ గురువారం సూర్యోదయానికి ముందుచేసుకోవాలని సిద్దాంతులు సెలవిస్తున్నారు. సూర్యోదయానికి ముందు కుదరని పక్షంలో, వర్జ్యం వెళ్లిపోయిన తర్వాత ఇవ్వొచ్చు. ఏటా అమావాస్య నాడు వచ్చే ఈ పండుగ ఈసారి ఒకేరోజు జరుపుకోనున్నారు. అమావాస్య తిథి గురువారం పరివ్యాప్తమై ఉన్నందున గురువారం ఉదయం హారతులు, సాయంతరం లక్ష్మీపూజలుఉ చేసుకోవాలని సూచిస్తున్నారు. దీంతో హారతులు, లక్ష్మీపూజలు ఒకేరోజు చేసుకోవాలని పంచాంగకర్తలు సూచిస్తున్నారు. ఆశ్వీయుజ బహుళ చతుర్దశి, అమావాస్య తిథులు కలిసి వచ్చాయి. రాత్రంతా అమావాస్య తిథి పరివ్యాప్తమై ఉండటంతో దీపావళి గురువారమే చేసుకోవాలి. నోముల విషయంలోనూ పండితులు పలు సూచనలు చేస్తున్నారు. లక్ష్మీపూజలకు ఎలాగైతే సాయంత్రం అమావాస్య ఉండాలన్న నియమం ఉన్నదో.. నోములు నిర్వహించాలంటే సూర్యోదయానికి అమావాస్య తిథి ఉండాలని చెప్తున్నారు. దీపావళి పండుగ విశేషాలలో ముఖ్యమైంది లక్ష్మీపూజలు. వ్యాపారస్తులంతా దీపావళి సాయంత్రం లక్ష్మీదేవికి పూజలు చేసి, కొత్త ఖాతా పుస్తకాలు ప్రారంభిస్తారు. ఒక రకంగా చెప్పాలంటే లక్ష్మీపూజలతోనే కొత్త ఆర్థిక సంవత్సరాన్ని మొదలుపెడతారు. రాత్రిపూట అమావాస్య తిథి ఉన్నప్పుడే లక్ష్మీ పూజలు చేసుకోవాలని పండితులు చెప్తున్నారు. గురువారం సాయంత్రం లక్ష్మీపూజలు చేసుకోవాలని సూచిస్తున్నారు. దీపావళికి కొత్త అల్లుడిని ఇంటికి పిలిచి కొత్తబట్టలు, కానుకలు సమర్పించే సంప్రదాయం తెలుగువారికి ఉంది.

## ఏపీలో వెలువడిన గ్రూపు.2 మెయిన్స్ పరీక్ష

- జనవరి 5న పరీక్ష నిర్వహణ

అమరావతి, అక్టోబర్ 30ప్రజాక్షేత్రం:

ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ గ్రూప్-2 మెయిన్స్ పరీక్ష తేదీని ప్రకటించింది. జనవరి 5న గ్రూప్-2 మెయిన్ పరీక్షను నిర్వహిస్తున్నట్లు వెల్లడించింది. రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో పరీక్ష నిర్వహణ ఉంటుందని సంబంధిత అధికారులు తెలిపారు. లక్ష మంది అభ్యర్థులు పరీక్షకు హాజరవుతారని అధికారులు అంచనా వేస్తున్నారు. డీఎస్సీ, ఎస్ఎస్సీ, ఇంటర్ బోర్డు పరీక్షలను దృష్టిలో ఉంచుకుని గ్రూప్-2 మెయిన్స్ రాత పరీక్ష తేదీని ఖరారు చేసినట్లు అధికారులు వెల్లడించారు. ఇటీవల నిర్వహించిన ఉపాధ్యాయ అర్హత పరీక్షకు సంబంధించిన ఫైనల్ కీని విడుదల చేసిన ఏపీ ప్రభుత్వం నవంబర్ 2న ఫలితాలను ప్రకటించే అవకాశాలున్నాయి. నవంబర్ మొదటివారంలో మెగా డీఎస్సీ-2024 నోటిఫికేషన్ ద్వారా 16,347 ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి సన్నహాలు చేస్తుంది.

# బంగారం ధరల పరుగులు

- దీపావళికి కలసిరాని కాలం
- పెళ్లిళ్ల సీజన్ కోసం వ్యాపారుల చూపు




ముంబై,అక్టోబర్30ప్రజాక్షేత్రం:

దేశంలో బంగారం కొనుగోళ్లు తగ్గుతున్నాయి. ధరల కారణంగా బాగా డబ్బున్న వాళ్లు తప్ప పేద, మధ్యతరగతి ప్రజలకు బంగారం అందు బాటులో ఉండడం లేదు. బాంగారం ఏకంగా 80వేలు దాటడం కలవ రపెడుతోంది. పెళ్లిళ్ల సీజన్ ఆరంభం కావడం, ధనత్రయోదశి పండగలు వచ్చినా బంగారం కొనుగోళ్లు అంతంత మాత్రంగానే సాగాయి. బంగా రం ధరలు స్థిరంగా ఉండడం లేదు. 80వేల మార్కును దాటిన తరవాత కిందికి దిగి రావడం లేదు. రాకుండా వ్యాపారులు కూడా తమవంతు యత్నాలు చేస్తున్నారు. మరోవైపు బంగారం ధర స్థిరంగా ఉన్నప్పటికీ, అటు వెండి ధరలు మాత్రం పెరిగాయి. ఇక కిలో వెండి ధర రూ. లక్ష కు చేరుకుంది. పరిశ్రమల యూనిట్లు, నాణెపు తయారీ పరిశ్రమల నుంచి డిమాండ్ పెరగడంతో వెండి ధర పెరిగింది. పుత్తడి ధరలు పెరగ డంతో గత సంవత్సరంతో పోలిస్తే అమ్మకాలు కనీసం 30 నుంచి 50 శాతం తగ్గుతాయని మార్కెట్ వర్గాల అంచనా. అయితే దీపావళి, ధంతేరస్ పర్వదినాల సందర్భంగా కొనుగోళ్లు పుంజుకుంటాయని ఆభరణాల పరిశ్రమ ఆశించింది. రికార్డు స్థాయిలో ఎగిసిన పుత్తడి ధర లు స్వల్పంగా తగ్గుముఖం పట్టడంతో కస్టమర్ల తాకిడి ఆశాజనకంగా వుంటుందని భావిస్తున్నారు. దేశీయంగా రిటైల్ మార్కెట్లో కూడా బంగా రం పెరుగుతోంది. పెళ్లిళ్ల సీజన్‌లో పసిడి లాభాల సిరులు కురిపి స్తుం దనే అంచనాల్లో ఉన్నారు. దీపావళి అంటే దివ్వెలు, వెలుగుల సంబరం మాత్రమేకాదు. పసిడి కాంతుల కళకళలు కూడా. దసరా, దీపావళి పండుగ సీజన్ వచ్చిందంటే నగల వ్యాపారులకు బోలెడన్ని ఆశలు. లక్ష్మి దేవిని పూజించడం ఎంత ముఖ్యంగా భావిస్తారో... దీంతో పాటు బంగా రం గానీ, ఏదో ఒక కొత్త వస్తువు కొనడం కూడా అంతే ఆనవాయితీ వస్తున్న క్రమంలో వారికి భారీ అంచనాలే ఉన్నాయి.

అయితే ఇటీవల రికార్డు స్థాయికి చేరిన పసిడి దరలు దీపావళి నాటికి దిగి వస్తాయా అని కొనుగోలుదారులు ఆశగా ఎదురుచూస్తోంటే.. కొనుగోళ్లతో తమ షాపు లు కళకళ లాడతాయా లేదా అని వ్యాపారులు ఆందోళన పడు తున్నా రు. కొనుగోలుదారులు దీపావళికి ఎంతో కొంత బంగారాన్ని తమ సొంతం చేసుకోవాలనే ఆలోచనలో ఉంటారు. అయితే ఆకాశా న్నంటిన ధరలు మరింత దిగిరాకపోతాయా అనే మీమాంసలో చాలా మంది కొనుగోలు దారులున్నారు. క్షణక్షణానికి మారుతున్న అంతర్జాతీయ పరిస్థితుల నేపథ్యంలో పుత్తడి ధర ఏ రోజు ఎంత పెరుగు తుందో.. ఎంత తగ్గుతుందో అంచనా వేయడం ఒకింత కష్టంగా మారింది. ఇది లా ఉంటే అంతర్జాతీయ పరిస్థితులు, గ్లోబల్‌గా ఆర్థిక వ్యవస్థ మంద గమనం, ట్రేడ్‌వార్ తదితర కారణాల రీత్యా మొత్తం వ్యాపారం తక్కువ గా ఉంటుందని వ్యాపారులు అంటున్నారు. తక్కువ నుండి మధ్య స్థాయి వరకు జరిగే కొనుగోళ్లు తీవ్రంగా ప్రభావితమవు తాయని చెప్పారు.

ధరలు పెరిగినా రానున్న పెళ్లిళ్ల సీజన్ కూడా తమకు కలిసి వస్తుందని భావిస్తున్నారు.

## పేరుకే ధాన్యం కొనుగోలు ప్రారంభం

- రైస్ మిల్లులకు లాట్మెంట్ ఇచ్చి ధాన్యం తరలించాలి..

ప్రజాక్షేత్రం(అక్టోబర్30)నందిపేట్




ఆరుగాలం శ్రమించి పండించిన పంట అమ్ముకోవడానికి కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి ఆరబెట్టి కుప్పలు పోసుకొని 20 రోజులైనా కాంటా పెట్టడం లేదు... సంచి నింపడం లేదు... ఇదేమిటని అడిగితే ఉన్నతాధికారుల నుంచి ఆదేశాలు లేవు మేమేమి చేయాలంటూ స్థానిక సిబ్బంది రైతులకు చెబుతుండడంతో రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అయితే వీటన్నింటిని కూడా నామమాత్రంగా ప్రారంభించారు. ఇప్పటి వరకు జిల్లాలో ఒక్క కొనుగోలు కేంద్రంలో కూడా కాంటాలు ప్రారంభించలేదంటే అధికారుల అలసత్వం ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు. అంతేకాకుండా కనీసం కొనుగోలు కేంద్రాలకు రైస్ మిల్లుల అలాట్మెంట్ కూడా ఇవ్వకపోవడం విడ్డూరంగా ఉందని రైతులు ఆరోపిస్తున్నారు. ఆరుగాలం శ్రమించి పండించిన పంటకు గిట్టుబాటు ధరలు ఆటు ఉంచితే కనీసం సమయానికి కొనుగోలు చేసి రైతులను ఆదుకుందామన్న ఆలోచన ప్రభుత్వానికి, యంత్రాంగానికి లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. . వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో అధికారులు వెంటనే కాంటాలు ప్రారంభించి ధాన్యాన్ని రైస్ మిల్లులకు తరలించాలని రైతుల కోరుతున్నారు. 20 రోజులుగా కొనుగోలు కేంద్రాల్లో కాంటాల కోసం ఎదురు చూడాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. రైస్ మిల్లులకు అలాట్మెంట్ ఇచ్చి ధాన్యం తరలించాలి... ఇప్పటి వరకు జిల్లాలోని ఏ రైస్ మిల్లుకు కూడా ధాన్యం అలాట్మెంట్ ఇవ్వలేదని కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు పేర్కొంటున్నారు. రైస్ మిల్లులకు అలాట్మెంట్ ఇస్తే తప్ప కాంటాలు కావని, కాంటాలు అయిన ధాన్యం రైస్ మిల్లులకు పంపడం జరుగుతుందని పేర్కొంటున్నారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్, ఉన్నతాధికారులు స్పందించి రైస్ మిల్లులకు అలాట్మెంట్ కేటాయించి కేంద్రాల్లోని ధాన్యాన్ని తరలించాలని రైతులు కోరుతున్నారు.

## దగ్గర పడుతున్న అమెరికా అధ్యక్ష ఎన్నికలు

- పోటాపోటీగా ప్రచారం చేస్తున్న ట్రంప్, కమలా
- ప్రవాసభారతీయుల ఓట్లపై ఇరు నేతల గురి

న్యూయార్క్,అక్టోబర్30ప్రజాక్షేత్రం:

అమెరికా ఎన్నికలకు మరి కొన్నిరోజుల సమయమే ఉండడం తో పోటాపోటీ ప్రచారం సాగుతోంది. అటు డొనాల్డ్ ట్రంప్ ఇటు కమలా హ్యారిస్ ఇద్దరూ పోటాపోటీగా ప్రవాస భారతీ యుల్ని ఆకట్టుకునేందుకు ప్రయత్నిస్తున్నారు. ఈ క్రమంలో ప్రవాస భారతీయుల ఓటు ఎటు అన్న చర్చ వస్తోంది. అమెరి కా అధ్యక్ష ఎన్నికలు అంటే ప్రపంచం మొత్తానికి ఆసక్తి ఉంటుంది. ప్రపంచం లోని అన్ని దేశాల నుంచి వెళ్లిన జనం అమెరికాలో జీవిస్తూ ఉంటా రు. అందుకే అక్కడి ఎన్నికలపై ఎంతో ఉత్సుకత ఉంటుంది. అది రాను రాను పెరుగుతుంది. ఎందుకంటే అక్కడ స్థిరపడిన విదేశీ యులు ఓటర్లుగా మారడమే కాదు.. ఇప్పుడు ఆ దేశాన్ని పరి పాలింటే వారిలో భాగం అవుతున్ననారు. ఈ విషయంలో భారతీ యులు చాలా ముందు ఉన్నారు. ఒకటి, రెండు తరాలకిందట వెళ్లిన వారు అమెరికా పౌరులుగా మారి నేరుగా పరిపాలన చేయ డానికే పోటీ పడుతున్నారు. కమలాహ్యారిస్ అధ్యక్ష పదవికి అభ్యర్థి గా పోటీ చేస్తూండటం భారతీయ మూలాలున్నవారిని మరిం త ఉద్వేగానికి గురి చేస్తోంది. అధ్యక్ష పదవికి పోటీ చేసేలా ఓ భారత మూలాలున్న నేత ఎదిగారంటే ఇక కింది స్థాయిలో వారు ఎంత ప్రభావిత స్థాయిలో ఉన్నారో అర్థం చేసుకోవచ్చు. కమలాహారిస్ భారతీయ మూలాలు ఉన్న మహిళ కావడంతో ఆమెవైపు దక్షిణ భారతానికి చెందిన వారు ఉన్నట్లు తెలుస్తోంది. అమెరికాలో భారతీ యులు ఎక్కువగా ఉండే డాలస్ వంటి ప్రాంతాల్లో తెలుగులో కూడా ప్రచార పోస్టర్లు వెలిశాయి. ప్రధాన పార్టీలు ఎన్నారైలను ఆకట్టుకునేందుకు ఇలా చేశాయి. ఇటీవల మెక్ డొనాల్డ్స్ లో పని చేసి ప్రచారం చేసిన ట్రంప్ ఓ భారతీయ అమెరికన్‌కు ఫ్రెంచ్ ఫైస్ అమ్మిన వీడియోను విస్తృతంగా ప్రచారం అయ్యేలా చేసు కున్నారు. భారత మూలాలున్న ఓటర్లు ఇప్పుడు అమెరికా లో కీల కంగా మారారు. అమెరికాలోని భారతీయుల్లో ఎక్కువ మంది డెమొ క్రటిక్ పార్టీ, దాని అనుబంధ సంస్థలలో పని చేస్తున్నారు. ప్యూ సర్వే ప్రకారం 68 శాతం రిజిస్టర్డ్ భారతీయ అమెరికన్ ఓటర్లు డెమొక్రటిక్ పార్టీతో ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా అనుబంధం కొనసాగిస్తున్నారు. కేవలం 29శాతం మాత్రమే రిపబ్లికన్ పార్టీకి మద్దతు పలుకుతున్నారు. అందుకే రిపబ్లికన్ అభ్యర్థి డొనాల్డ్ ట్రంప్ ఎక్కువగా భారతీయ మూలాలున్న వారిని ఆకట్టు కునేందు కు ప్రయత్నాలు చేస్తున్నారు. అక్కడే పుట్టి అక్కడే పెరిగిన వారికి పౌరసత్వం లభిస్తుంది. వారి తల్లిదండ్రులు ఏ దేశానికి చెందిన వారు అయినా అమెరికాలో పుడితే పౌరసత్వం తీసుకోవచ్చు. ఆటోమేటిక్‌గా నిబంధనల ప్రకారం వయసు రాగానే ఓటు హక్కు వస్తుంది. అలాగే గ్రీన్ కార్డు పొందిన వారికి కూడా ఓటు ఉంటుం ది. ఇలా వేరేదే శాల్లో పుట్టి అమెరికాలో సెటిల్ అయిన వారికి పౌరసత్వం పొందిన వారికి అధ్యక్ష స్థానానికి పోటీ చేసే అవకాశం ఉండ దు. కానీ రాష్ట్రాల్లో గవర్నర్ పోస్టుల వరకూ పోటీ చేయ వచ్చు. మంత్రులుగా బాధ్యతలు తీసుకోవచ్చు. భారతీయలు ఈ అవకాశంతో కింది స్థాయి నుంచి ఎన్నికల్లో పోటీ చేసి పైకి వచ్చేందుకు ప్రయత్నిస్తున్నారు. డొనాల్డ్ ట్రంప్ విధా నాలు భారతీ యుల్ని కొంత వరకు కలవరపాటుకు గురి చేస్తున్నాయి. అయితే గతంలో ఆయన అధ్యక్ష పదవిలో ఉన్నప్పుడు పెద్దగా ఇబ్బందులు ఎదురు కాలేదని ఈ సారి కూడా ఎదురు కావని చెప్పి రిపబ్లికన్ పార్టీ మద్దతుదారులు ప్రచారం చేస్తు న్నారు. ఈ ఇద్దరిలో ఇండి యన్స్ ఎవరి వైపు నిలబడ తారన్నది ఎన్నికల ఫలితాల్లో తేలుతుంది.

## నియోజకవర్గ ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు బీపైడి రాకేష్ రెడ్డి



ప్రజాక్షేత్రం (అక్టోబర్30)ఆర్మూర్

దీపావళి పండగ ప్రజల జీవితాల్లో వెలుగురేఖలను ఇనుమడింప చేయాలని ఆ భగవంతుడిని కోరుకున్నారు. చిన్నారులు టపాసులు కాల్చేటప్పుడు తల్లిదండ్రులు తగిన జాగ్రత్తలు తీసుకొని వెలుగుల పండగను సంతోషాలతో జరుపుకోవాలని ఆయన ఆకాంక్షించారు.

## జవాన్లతో కలిసి దీపావళి వేడుకలు

- మోదీ బాటలో పలువురు ప్రముఖులు

న్యూఢిల్లీ, అక్టోబర్ 30 ప్రజాక్షేత్రం:

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తొలిసారి 2014లో అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ప్రతి సంవత్సర సరిహద్దు జవాన్లతో కలిసి దీపావళి పండుగ చేసుకోవడం, వారిలో నైతిక స్థైరాన్ని మరింత పెంచుతూ వస్తుండటం ఆనవాయితీగా వస్తోంది. ఈ ఏడాది మోదీ బాటలోనే ఆర్మీ ప్రముఖులంతా దేశంలోని పలు సరిహద్దుల్లో విధి నిర్వహణలో ఉన్న సాహస జవాన్లతో దీపావళి వేడుకల్లో పాల్గొంటున్నారు. డిఫెన్స్ స్టాఫ్ చీఫ్ జనరల్ అనిల్ చౌహాన్ ఈసారి పోర్ట్ బ్లెయిర్‌లో అండమాన్ నికోబార్ కమాండ్ దళాలతో కలిసి దీపావళి వేడుకలు జరపుకోనున్నారు. ఇండియన్ ఆర్మీ చీఫ్ జనరల్ ఉపేంద్ర ద్వివేది అరుణాచల్ ప్రదేశ్‌కు భారత రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌తో కలిసి వెళ్లారు. అక్కడే వీరు సరిహద్దు బలగాలతో కలిసి దీపావళి వేడుకల్లో పాల్గొంటారు. నేవీ చీఫ్ అడ్మిర్ ద్వినేష్ త్రివేది గుజరాత్‌లోని పోర్‌బందర్ చేరుకున్నారు. అక్కడి నేవీ సిబ్బందితో కలిసి ఆయన దీపావళి వేడుకల్లో పాల్గొంటారు. పాకిస్థాన్ వైపు నుంచి నిషేధిత స్మగ్లింగ్ కార్యకలాపాలను నిరోధించేందుకు ఈ పోర్ట్ చాలా కీలకంగా ఉంది. భారత వాయిసేన చీఫ్ మార్షల్ ఏపీ సింగ్ ఈసారి జమ్మూకశ్మీర్ సెక్టార్‌లో బలగాలతో కలిసి దీపావళి వేడుకల్లో పాల్గొంటున్నారు. ప్రతి దీపావళి పండుగను సరిహద్దుల్లోని ఫ్రంట్ పోస్ట్ బలగాలతో జరుపుకోవడం ప్రధాని పదేళ్లుగా కొనసాగిస్తుండగా, దసరా పర్వదినాన ఆయుధ పూజ నిర్వహించడాన్ని రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ప్రారంభించారు. 2019లో రక్షణ శాఖ మంత్రి ఈ ఆయుధ పూజ ప్రారంభించారు. ఆ సమయంలో ఇండియన్ ఎయిర్‌ఫోర్స్‌లో తొలి రాఫెల్‌ను ప్రవేశపెట్టేందుకు రాజ్‌నాథ్ ఫ్రాన్స్ వెళ్లివచ్చారు. రాజ్‌నాథ్ బాటలోనే ఆర్మీ చీఫ్ సహా పలువురు సీనియర్ అధికారులు సిక్కిం, పశ్చిమబెంగాల్ సహా పలు చోట్ల దసరా వేడుకలను బలగాల మధ్య జరుపుకొన్నారు.